

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

బుధవారం 19 అక్టోబర్ 2022






## జీవీఎంసీ కమిషనర్ రాజాబాబును కలిసిన కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబును విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజ కవర్గంలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో గల కొండవాలు ప్రాంతాల్లో గెడ్డలు, రిటైనింగ్ వాల్స్ ఆధునీకరణ, నియోజకవర్గం కొత్తగా సేంక్షన్ అయిన ఇండోర్ స్టేడియంకు స్థలం సేకరణ తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీస ుకోవాలని అలాగే జీవీఎంసీ కాంట్రాక్టర్స్ సంబందించిన పెండిం గ్‌లో ఉన్న బిల్లులను చెల్లింపులు జరపాలని కె కె రాజు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరారెడ్డి, కన్వీనర్ గొంప చంద్రమౌళి, వీరభద్రరావు, సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### దాండివాక ఉప్పుటేరు ఒడ్డున

## చేపలు మృతి

- ఆందోళన చెందిన మత్స్యకారులు
- విచారణ చేపట్టాలంటూ మత్స్యకారుల డిమాండ్
- ఉప్పుటేరును సందర్శించిన అధికారులు



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని పెదతీనార్ల శివారు దొండవాక ఉప్పుటేరు ఒడ్డుకు చనిపోయిన చేపలు కొట్టుకురావడంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. మంగళవారం ఉప్పు టేరులో చేపలు చనిపోయిన విషయాన్ని తెలుసుకున్నే మత్స్యకారులు ఒడ్డుకుచేరు కొని, హెటిరో వ్యర్థ జలాల వల్ల చేపలు చనిపోయా యంటూ, దీనివల్ల మత్స్యకా రులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని, హెటిరో కంపెనీపై చర్య తీసుకోవాలని, మత్స్యకా రులకు నష్టపరిహారం ఇవ్వాల ని, ఉప్పుటేరులో టన్ను వరకు చేపలు చనిపోయాయని ఆరోపిస్తూ, ఆందోళనకు దిగారు. ఉప్పుటేరులో చేపలు చనిపోయిన విషయం తెలుసుకున్న జేఏసీ నాయకులు కంబాల అమ్మోరయ్య, బోడపాటి శివదత్తు, ఎం.అప్పలరాజు, వాసుపల్లి నూకరాజు, మోసా అప్పలరాజు, పిక్కి కామేశ్వరరావు, పిక్కి సత్తయ్య, పిక్కి గంగరాజు, గోసల స్వామి, పిక్కి స్వామి, పిక్కి కోదండరావు, నూకరాజు, కొవిరి వెంకటేష్, మైలపల్లి గిరీష్, పిక్కి లోకనాధం, వాసుపల్లి శివ, సిరిపల్లి అప్పలరాజు, చింతకాయల శ్రీనులు చేరుకొని మిగతా7లో

# ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రానున్న మూడు వారాల్లో ఓటరు నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో ఆరు జిల్లాల శాసనసభ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు జిల్లాల్లో ఇఆర్ఓ, ఎఈఆర్ఓలుగా నియమితులైన అధికారులు పట్ట భద్రుల శాసనమండలి ఓటరు నమోదులో ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు నవంబర్ ఏడవ తేదీ గడువు నేపథ్యంలో ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శ్రీకాకుళం, పలాస, టెక్కలి, బొబ్బిలి, చీపురుపల్లి, విజయనగరం, పాలకొండ, పార్వతీపురం, నర్సీపట్నం డివిజన్లలో ఓటరు నమోదు పెంచేందుకు ఇంకా కృషిచేయాలని కోరారు. ఈ జిల్లాల్లో పట్టభద్రుల ఉద్యోగుల వివరాలు సంబంధిత అధికారులు ధృవీకరించిన వారి వివరాలు నమోదుకు ఎఈఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను, యూనివర్సిటీల్లో అర్హత కలిగిన పట్టభద్రుల వివరాలు సంబంధిత అధికారులు ధృవీకరించిన పిదప నమోదు చేయాలని కోరారు. ప్రయివేటు ఆర్గనైజేషన్స్, కంపెనీల్లో పనిచేస్తున్న వారి వివరాలను సేకరించి నమోదుకు కృషిచేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహించాలన్నారు. శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఆరు జిల్లాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు సంఖ్య గణనీయంగా పెంచాలన్నారు. ఈఆర్ఓ, ఎఈఆర్ఓలుగా నియమితులైన అధికారులతో గ్రూపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల డిఆర్ఓలు, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల వైఫల్యం...!

- భద్రతా ఏర్పాట్లలో ఖాకీలు ఫెయిలంటూ విమర్శలు -
నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై సీపీ సీరియస్..?
కంచరపాలెం, ఎయిర్‌పోర్ట్ సిఐలపై బదిలీ వేటు..!



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాజకీయ రణరంగంలో విశాఖ పోలీసులు అపఖ్యాతిని మూటకట్టుకొన్నారు..! ముందస్తు భద్రతా ఏర్పాట్లలో విఫలమయ్యారనే విమర్శలను తమ ఖాతాలో వేసుకొన్నారు. నిఘా వ్యవస్థ అప్రమత్తంగా వ్యవహరించకపోవడంతో ఎయిర్‌పోర్ట్ ఘటనకు ప్రధాన కారణంగా విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో విశాఖ నగర పోలీస్ కమిషనర్ మంగళవారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను తన కార్యాలయానికి రప్పించి సీరియస్ అయినట్టు తెలిసింది. అంతేకాకుండా నిఘా వ్యవస్థకు సంభందించిన అధికారులకు కూడా అక్షింతలు వేసినట్టు తెలుస్తోంది. ముందస్తుగా భద్రత ఏర్పాట్ల లోపాలపై చర్చించి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీపీ హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉన్నటుండి కంచరపాలెం, ఎయిర్‌పోర్ట్ సిఐలను రేంజ్ విఆర్‌కు సరెండర్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహించిన పోలీస్ అధికారులపై సీపీ బదిలీ వేటు వేశారని అంచనా వేయవచ్చు. **సీఐల బదిలీ...** విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కంచరపాలెం సీఐ పివిఎస్ ఎన్.కృష్ణారావు, ఎయిర్‌పోర్ట్ సీఐ సిహెచ్. ఉమాకాంత్‌లను రేంజ్ విఆర్‌కు సరెండర్ చేశారు. సీసీఆర్బీలో ఉన్న ఈ నరసింహారావును ఎయిర్‌పోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు అటాచ్మెంట్ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న బి రమణమూర్తిని ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్‌కు అటాచ్ చేశారు. హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్స్‌లో ఉన్న ఎమ్.అవతారంకు సీపీ ఆర్బా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**భద్రతా ఏర్పాట్లలో ఖాకీలు ఫెయిలంటూ విమర్శలు....**

విశాఖ గర్జన కార్యక్రమం అనంతరం విశాఖ ఎయిర్ మిగతా 7లో

### 'మహా' నగరంలో

## విజృంభిస్తున్న మలేరియా, డెంగ్యూ!

- అధికమవుతున్న కేసులు- ఇప్పటికే 500కు పైగా నమోదు - వ్యాధిగ్రస్తులతో కిక్కిరిస్తున్న ప్రయివేటు, ప్రభుత్వాస్పత్రులు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



మలేరియా, డెంగ్యూ వ్యాధులు 'మహా' విశాఖను కుదిపేస్తోంది. ఈ వ్యాధులు ప్రజలకు నిద్రపట్టకుండా చేసేస్తు న్నాయి. ప్రతి ప్రాంతంలోనూ.. దోమల విజృంభన మరింత అధికమైనట్టు తెలుస్తోంది. 'దోమలు' అధికార యంత్రాంగానికి సవాల్ విసిరితు న్నట్టు కనిపిస్తోంది. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధిని పడిన వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. ఉత్తరాంధ్రకు పెద్దదిక్కుగా వున్న కింగ్‌జార్జి ఆస్పత్రి(కెజిహెచ్)తో పాటు పిహెచ్‌సి కేంద్రాలు, ప్రయివేటు ఆస్పత్రులు ఈ రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. గత పది రోజులు గా కెజిహెచ్‌లో మలేరియా, డెంగ్యూ కేసులు అత్యధికంగా నమోదవుతున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులు నమోదు తీరును పరిశీలిస్తే.. నగరంలో డెంజర్ బెల్స్ మ్రోగుతున్నట్టు అవగతమవుతోంది. కేసులు నమోదు తీరును చూస్తే...'మహా' విశాఖ నగరం... ఏజెన్సీ ప్రాంతాన్ని తలపిస్తోంది. గతంలో ఎప్పుడు లేని విధంగా.. అత్యధికంగా కేసులు నమోదవు తున్నాయి. నగరంలోనే 500 పైగా నమోదు కాగా... ఇక జిల్లా వ్యాప్తంగా అయితే... అధికారికంగా గుర్తించినవి కేసులు 900 పైగా వున్నట్టు చెబుతున్నారు. ఆ సంఖ్య అనధికారికంగా మూడున్నర వేలకు పైగానే వున్నట్టు వైద్యాధికారులు అంచనా వేస్తునా న్నరు. నగరంలో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య కూడా అధికంగానే వుంటున్నట్టు తెలుస్తోంది. వ్యాధి రాకుండా.. నియంత్రంచడంలో వైద్య ఆరోగ్యశాఖ విఫలమైనట్టు తెలుస్తోంది. నియంత్రణ చర్యలు తూతూ మంత్రంగానే జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కేసులు మరింత పెరగడానికి కారణం.. ఇటీవల కురిసిన వర్షాలేనని చెబుతున్నారు.

### వర్షాలతో మరింత అధికం

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో డెంగ్యూ మరింత పెరిగే అవకాశమున్నట్టు వైద్యులు వివరిస్తున్నారు. ఇప్పటికే 'మహా' నగరంలో డెంగ్యూ, మలేరియాలు విజృంభిస్తుంటే..రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశమున్నట్టు వైద్యాధికారులు అంచనా వేస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రతగా వుంచుకోవడంతో పాటు నీటిని నిల్వ వుండకుండా చూస్తే.. కొంతమేర డెంగ్యూని నియంత్రించవచ్చునని చెబుతున్నారు. మహా విశాఖలోని కొన్ని వార్డుల్లో మాత్రం డెంగ్యూకు సంబంధించిన కేసులు అధికంగా నమోదవుతున్నట్టు వివరిస్తున్నారు. కాగా.. డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణకు సరైనా ప్రచారం కల్పించడం లేదనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఏజెన్సీతో పాటు మైదాన ప్రాంతాల్లో కూడా ఈ వ్యాధి విజృంభిస్తోంది. ఈ విజృంభనకు కారణం అవగాహనలోపమేనన్న వాదన వినిపిస్తోంది. నగరంలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. అయితే... ముందస్తుగానే 300 పైగా అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నా... డెంగ్యూ వ్యాధి మాత్రం చుక్కలు చూపిస్తోంది. ప్రజారోగ్య సిబ్బందికి వణికి పుట్టిస్తున్నట్టు తెలుస్తోంది.



## ఆరోగ్యకరమైన దీపావళి జరుపుకొండి

### జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

వాయు, శబ్ద కాలుష్యంలేని దీపావళి జరుపుకోవాలని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం(ఎన్ క్యాప్)లో భాగంగా మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజలు ఆరోగ్యకరమైన, వాయు, శబ్ద కాలుష్యం లేని దీపావళి జరుపుకోవాలని సూచించారు. దీపావళి అంటే చీకటిని పారదోలు దామని, అంతేకాని హానికరమైన క్రాకర్లను కాల్చవద్దని సూచించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గత రెండు సంవత్సరాలుగా నగరంలో కాలుష్య నివారణకు కృషిచేస్తున్నారని, దీపావళి పండుగను తెలుగువారు ఎంతో పవిత్రంగా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, హానికరమైన టపాసులు, క్రాకర్లు కాల్చడంంతో ఆస్తమా, గుండె సంబంధిత వ్యాధులు సంభవించే అవకాశముందన్నారు. ఎన్జీఓ సంస్థలు, ఆర్‌డబ్ల్యూఎస్ సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా నగర ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ ఆఫీసర్ రామచంద్రమూర్తి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రజల్లో పొల్యూషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజల్లో కొంతవరకు మార్పు వచ్చిందని, అదే విధంగా జీవీఎంసీ సహకారంతో తాము కూడా ప్రజలకు అవగాహన కల్పించి నగరంలో కాలుష్యం తగ్గించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ రామకృష్ణ, అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, అమృత్ జేడీ విజయభారతి, సిఎంహెచ్ శాస్త్రి, ఎస్ఈ గోవిందరావు, ఈఈ వెంకటేశ్వర్లు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీఓ రత్నం, ఎస్ఆర్‌యు- జీవీఎంసీ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ రాజమణి, ఎన్జీఓ సంస్థలు, యుఎన్‌డిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## భారీ వాహనాల రాకపోకల్లో స్వల్ప మార్పు

### ఉదయం 7.30 నుంచి 9 వరకూ సాయంత్రం 5 నుంచి 7 వరకూ నిషేధం

### పోర్టు, గంగవరం పోర్టు, ఆర్‌టిఓ అధికారులతో సీపీ సమావేశం

విశాఖ క్రైం -ప్రభాతవార్త

విశాఖ నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడానికి నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ గత నెల 22వ తేదీ నుంచి నిర్ణీత సమయాలలో భారీ వాహనాలు నగరంలోకి రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో దారి మళ్లించే ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు నగరంలోని భారీ వాహనాలతో రవాణాలపై ఆధారపడి వ్యాపారాలు చేసే వివిధ సంస్థలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మంగళవారం నగర పోలీస్ సమావేశ మందిరంలో పోర్టు, గంగవరం పోర్టు ఆర్‌టిఓ అధికారులతో సీపీ శ్రీకాంత్ నిర్వహించిన సమావేశంలో వారి సమస్యలను వివరించారు. దీంతో భారీ వాహనాల రాకపోకలపై నిర్ణీత సమయాలలో ప్రయోగాత్మకంగా స్వల్ప మార్పులను చేశారు. ఉదయం 7.30గం.ల నుంచి 9 వరకూ సాయంత్రం 5 గం.ల వరకూ భారీ వాహనాలు రాకపోకలు నిషేధించారు. అలాగే విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను, ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రిస్తూ నగరాభివృద్ధికి తోడ్పాటు అయ్యే విధంగా సీపీ శ్రీకాంత్ చర్యలను ప్రతిపాదించారు. ఈ సమావేశంలో క్రైం డీసీపీ జి.నాగన్న, క్రైమ్స్ అండ్ ఇన్‌చార్జి ట్రాఫిక్ ఏడిసిపి డి.గంగాధర్, ట్రాఫిక్ ఏసిపి శరత్ కుమార్, ఏపీ ఛాంబర్స్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్, ములగాడ, వివిధ షిప్పింగ్, ఏపిఐఐసి ఐఏఎల్ఏ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటయోధుడు...

## నిత్యం జనంతో మమేకమవుతున్న 'తిప్పల'

- ఉదయం రెండు గంటలకు పైగా సీఎంఓ కార్యాలయంలో... సాయంత్రం 'గడప గడపకూ' కార్యక్రమంతో జనం చెంతకు- ఎమ్మెల్యే నాగిరెడ్డికి బ్రమ్మారథం పట్టిన ప్రజలు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటయోధుడాయన. నిత్యం జనంతో మమేకమవుతూ... వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. గాజువాకలో వున్న భూ సమస్యతో పాటు వివిధ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారించాలంటూ మంగళవారం ఉదయం విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)లో అధికారులతో చర్యలు జరిపిన తిప్పల నాగిరెడ్డి.. మధ్యాహ్నం గాజువాకకు చేరుకొని 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో జనంతో మమేకమయ్యారు. వివిధ సమస్యల పరిష్కారానికి సీఎంఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి స్పష్టత తీసుకున్నట్టు తెలుస్తోంది. సాయంత్రం సుమారు నాలుగు గంటలకు పైగా జరిగిన గడప గడపకూ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిగతా7లో



# విశాఖలో ప్రేమికుల ఆత్మహత్య

### - మృతులిద్దరూ సిక్కోలు వాసులు - కారణాలపై దర్యాప్తు చేస్తున్న టూటౌన్ పోలీసులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)





విశాఖ నగరంలో సిక్కోలుకు చెందిన ప్రేమికులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ సంఘటన టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే. శ్రీకాకుళం జిల్లా లావేరుకు చెందిన దామోదర్(19) ఆముదాలవలసకు చెందిన సంతోషికుమారి(17) ఒకే రజక సామాజిక వర్గానికి చెందినవారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం టూటౌన్ పీఎస్ పరిధి, గొల్లలపాలెం, రామాలయం సమీపంలో అయాన్ గ్రౌండ్ హోటల్‌లో బసకు దిగారు. ఇదిలా ఉండగా ప్రేమికులు బంధువులు మంగళవారం మధ్యాహ్నం అయాన్ గ్రౌండ్ హోటల్‌కు వచ్చారు. దామోదర్, సంతోషి ఉండగా ప్రేమికులు బంధువులు మంగళవారం మధ్యాహ్నం అయాన్ గ్రౌండ్ హోటల్‌కు వచ్చారు. దామోదర్, సంతోషి కుమారిల ఫోటోలు చూపించి వీళ్లు ఇక్కడ బసకి దిగారా..! అంటూ హోటల్ సిబ్బందిని ప్రశ్నించారు. దిగారని రూమ్ నెంబర్ 302లో ఉన్నారని హోటల్ సిబ్బంది చెప్పారు. దీంతో రూమ్ వద్దకు వెళ్లి తలుపులు తెరవమని పిలిచారు. ఎంతకీ తలుపులు తియ్యకపోవడంతో అనుమానం వచ్చి హోటల్ సిబ్బంది సహకారంతో తలుపులు తెరవగా బాత్రూమ్ కిటికీకి ప్రేమికులిద్దరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంపింఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్‌కు తరలించారు. టూటౌన్ ఇన్‌చార్జి సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు చంద్రశేఖర్, విజయకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు సంతోషి కుమారి మెడలో పసుపుతాడు ఉంది. దీని ప్రకారంవారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో పారిపోయి విశాఖ వచ్చి ఇద్దరు పెళ్లి చేసుకున్న తర్వాత ఆత్మహత్యకు పాల్పడినట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది.

## ప్రజాసమస్యల పరిష్కారంలో పోలీసులతో పాటు పాత్రికేయుల పాత్ర

### సిఐలు అప్పలరాజు, తేజో వెంకటకుమార్



నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కారంలో పోలీసులు విలేఖరులు అవినాభావ సంభంధంతో ఉండాలని పాయకరావుపేట సిఐ పాలిని అప్పలరాజు తెలియచేసారు. మంగళవారం సాయంత్రం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపంవద్ద అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్, ప్రింట్‌మీడియా స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాయకరావుపేట పోలీస్ సర్కిల్ ఇన్సుపెక్టర్ పాలిని అప్పలరాజు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సు మెంటు సిఐ తేజోవెంకటకుమార్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. సిఐ పాలిని అప్పలరాజు మాట్లాడుతూ పోలీసులు విలేఖరులు సమాజానికి రెండుకళ్ళుగా చెప్పారు. వీరువురూ కలసి పనిచేసినప్పుడే ప్రజలకు పూర్తిగా న్యాయం జరుగుతుందన్నారు. విలేఖరులు సమాజానికి ఉపయోగపడే వార్తలు వ్రాస్తారని అలాగే మేము కూడా సమాజానికి మంచిజరిగేవిధంగా విదులు నిర్వహిస్తామన్నారు. ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో విలేఖరుల పాత్ర ఎంతో కీలకంగా చెప్పారు. విలేఖరులు తాము సక్రమంగా పనిచేయడంతో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీసులు విలేఖరులు ఈఇద్దరిలో ఎవరు తప్పుచేసినా ఆనష్టం ప్రజలమీద ఉంటుందని చెప్పారు. విలేఖరులు అంతా సఖ్యతగా ఉండాలన్నారు. పోలీసుల్లో కూడా ఏతప్పు దొర్లినా ఆనింద తమతోపాటుగా పైఅధికారుల మీద పడే అవకాశం ఉందన్నారు. అనంతరం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులు ఆధ్వర్యంలో సిఐలు అప్పలరాజు. తేజోవెంకటకుమార్ చేతులమీదుగా స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం పాయకరావుపేట సిఐ పాలిని అప్పలరాజు, ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ వీరిద్దరికీ శాలువాలతో సత్కారం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆచంటరామకృష్ణ, గౌరవఅధ్యక్షులు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి దాసరిశ్రీనివాసకుమార్, ఎలక్ట్రానిక్‌మీడియాఅధ్యక్షులు కుందూరురాణా, గౌరవఅధ్యక్షులు వెలగాలోవరాజు, జిల్లామాజీఎక్రిడేషన్ కమిటీసభ్యులు కోరాడచంద్రరావు, ముద్దారాజు, నీలిసత్యనారాయణ, వెంకటరమణ, మాజీనేషనల్ కౌన్సిల్ సభ్యులు గెద్దాడవెంకటదుర్గాప్రసాద్, పేట ఎస్ఐజోగారావు, ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎస్ఐ ఎంరామేశ్వరరావు, కానిస్టేబుల్ రవికుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అవకతవకలపై విచారణ



పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఉపాధిహామీపథకం పనుల విషయంలో విఆర్‌పి అవకతవకలకు పాల్పడుతున్నాడంటూ మాజీసర్పంచ్ వైకాపా నాయకులు దేవవరపువెంకటేశ్వరరావు జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుమేరకు మంగళవారం ఉపాధిహామీ పథకం అడిషినల్ పిడి ఎంరోజారాణి, ఏపీడి బిశ్రీనివాస్‌కుమార్ పంచాయితీకార్యాలయంలో విచారణ చేపట్టారు. పిర్యాదుదారుల నుంచి అలాగే విఆర్‌పి నుంచి ఇందుకు సంభందించిన వివరాలను వేర్వేరుగా సేకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గోసలకృష్ణ, డిఅప్పలరాజు, ఎవెంకటేశ్వరరావు, డిశ్రీనివాసరావు, కెరామకృష్ణ, జిశ్రీనివాసరావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరడానికి 30న ఆఖరి తేదీ

పాడేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ కేంద్రం-128,(బిఎ,బికాం,బిఎస్సీ) కోర్సులలో చేరడానికి ఈనెల 30వ తేదీలోగా వరకూ గడువు ఉందని కో ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్థతలు,ఫీజు తదితర వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు వెల్లడించారు. ఇంటర్‌మీడియెట్,నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, పాలిటెక్నిక్, ఐటిఐ కోర్సులలో 2022 వరకూ పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లు పొందవచ్చని ఆయన తెలిపారు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో చదవ వచ్చని కో ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు స్పష్టం చేసారు.అలాగే ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు కోర్సు ఫీజుట్యూషన్ ఫీజు కూడా ఈనెల 30వ తేదీలోగా చెల్లించుకోవచ్చని ఆన తెలిపారు.అభ్యాసకులు సహాయ కేంద్రం 9490458695 తదితర సెల్ నంబర్లు సంప్రదించాలని కో ఆర్డినేటర్ మురళీధర్‌రావు అన్నారు.

## సమస్యలుంటే చెప్పండి... పరిష్కరించడమే లక్ష్యం

### వేంపాడులో గడప గడపకు ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

సమస్యలుంటే చెప్పండి ఆ సమస్యలను సకాలంలో పరిషరించడమే లక్ష్యంగా పనిచేస్తానని అందుకోసమే మీ దగ్గరకు వచ్చానంటూ పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబూరావు గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు-వేంపాడు కొత్తూరు గ్రామాల్లో మూడవరోజు పర్యటించారు. చాకలి, యాతపేటల్లో మురుగునీరు పోవడానికి కాల్వలు లేక నానా అవస్థలు పడుతున్నామని, వీధుల్లో రహదారులు లేవని, ఇండ్ల స్థలాలు, ఇల్లు మంజూరు కాలేదని, పింఛన్లు రావడం లేదని ఆయన దృష్టి పలువురు మహిళలు తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు చెప్పడం కాదు ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కృషి చేయాలని మీకు సహాయం చేసేందుకు వచ్చానని చెప్పగా సంతృప్తి చెందారు. వీరి సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని కార్యదర్శి ఎం.శ్రీనుకు ఆదేశించారు. ప్రతీ గడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందించిన పథకాలు అందాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రజల వద్దక వెళ్లమని చెప్పారని, మీకు సేవచేయడమే నా భాగ్యమన్నారు. వేంపాడు కొత్తూరులో ఎల్‌పిసిలు సక్రమంగా రాలేదని ఇబ్బందులు పడుతున్నామని దాని వలన ఇల్లు కట్టుకోలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బాబూరావు తహాశీల్దార్‌తో మాట్లాడారు. ఈ గడప గడప కార్యక్రమంలో ఇవో ఆర్టీ వెకట నారాయణ, ఎఇ కృష్ణ, ఆర్ఐ ప్రసాదు, ఎపివో ఈశ్వరరావు వెలుగు కో ఆర్డినేటర్ సత్యనారాయణ, సర్పంచ్ ఏడిద నూకరత్నం, వైకాపా నాయకులు సురేష్‌రాజు, ఏడిద సూర్యనారా యణ, సీనియర్ నాయకులు అయినంపూడి పేర్రాజు (బాబు), పాము నాగేశ్వరరావు, ఎం.శ్రీను, మత్తా గుర్రమ్మ, (ఎతిమాని) మండల నాయకులు లొడగల చంద్రరావు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూ రావు, డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ కృష్ణ, సూరకాసుల గోవిందు, కురందాసు నానాజీ, ఎంపీటీసీ బచ్చలరాజు, పంపనబోయిన శ్రీను (మిలట్రీ)లతో పాటు పలువురు సచివాలయ వాలంటీర్లు రెవెన్యూకార్యదర్శి రమేష్‌లు ఉన్నారు.

## పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

### గోశాలకు తరలింపు - వాహనం సీజ్



నక్కపల్లి, అక్టోబర్18, ప్రభాతవార్త

అక్రమంగా ఆవులు, గేదెలను తరలిస్తున్న కంటైనర్‌ను నక్కపల్లి పోలీసులు సీజ్ చేశారు. ఆ కంటైనర్ డ్రైవర్, క్లీనర్‌పై కేసునమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. వేంపాడుచెందిన ఎస్. సుధా అనే వ్యక్తి పాకవద్ద నుంచి 57 గేదెలను, ఆవులను కంటైనర్‌లో లోడ్‌చేశారు. ఈ లోడ్ వేంపాడు జంక్షన్ వద్ద విషయం తెలుసుకున్న పోలీసులు అడిషనల్ ఎస్.ఐ సత్యనారాయణ వాహనాన్ని తనిఖీచేసి పరిశీలించగా, ఆ కంటైనర్‌లో గేదెలు, ఆవులు ఉన్నట్లు గుర్తించి, విచారణ చేశారు. చిలకలూరిపేట సంతకు తీసుకువెలుతున్నట్టు మహారాష్ట్ర, హైదరాబాద్‌లకు చెందిన డ్రైవర్, క్లీనర్ చెప్పగా వాటికి సంబంధించిన రికార్డులను చూపించారు. ఆవులు, గేదెలు బందించి ఉంచడం పట్ల అందిన ఫిర్యాదు మేరకు వాటిని స్వాధీన పరచుకున్నారు. వాహనం సీజ్‌చేసి 57 ఆవులు, గేదెలను సబ్బవరం ప్రభుత్వ గోశాలకు తరలించినట్లు ఎస్.ఐ శిరీషా తెలిపారు.



వేంపాడులో జరిగిన గడప గడప కార్యక్రమంలో మహిళలు పలు సమస్యలు ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి తీసుకువచ్చిన దృశ్యం. సురేష్ రాజు, ఏడిద నూకరత్నంలు ఉన్న దృశ్యం (నక్కపల్లి-ప్రభాతవార్త

## ప్లాస్టిక్ నిషేదంపై విస్తృత ప్రచారం



నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త

మండలంలోని ప్లాస్టిక్‌ని పూర్తిగా నిర్మూలించే విషయమై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు మండల స్థాయిలో ఉన్న ప్రతీ ఒక్క అధికారి, సిబ్బంది కృషి చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు కోరారు. ఎండిఓ కార్యాలయంలో మంగళవారం పంచాయితీ కార్యదర్శులు, విఆర్వోలు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తుఫాను విషయమై అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరూ అందుబాటులో ఉండి ప్రణాళిక ప్రకారం నడవాలని సూచించారు. తహాశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈఓపిఆర్‌ఆర్‌డి వెంకట నారాయణ, ఏపీఓ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## దేవవరంలో అగ్నిప్రమాదం - రెండు పూరిళ్లు దగ్ధం



నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల మండలంలోని దేవవరం గ్రామంలో రెండు ఇళ్లు అగ్నిప్రమాదానికి దగ్ధమ య్యాయి. డబ్బా కృష్ణ, దము ౖ సత్తిబాబులు ఇంటిలో హటాత్తుగా మంటలు రేగడం వల్లపూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు 2లక్షల ఆస్తినష్టం సంభవించింది. విఆర్వో తహశీల్దార్‌కు జరిగిన నష్టాన్ని తెలియజేశారు. సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, గొర్ల నర్సింహామూర్తిలు పరామర్శించి ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి



నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఏనుగుపల్లిరత్నం సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం వేంపాడు సచివాలయాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. అక్కడున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్నా క్షమించేది లేదని హెచ్చరించారు. సచివాలయ పరిస్థితులను కార్యదర్శి ఎం.శ్రీను ఎంపిపికి వివరించారు. ఆమెతో పాటు రా ష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైకాపా మండల అధ్యక్షులు పొడగట్ల పాపారావు, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, మంల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపిటిసిలు గంటా తిరుపతిరావు, కొల్నాటి బుజ్జి, సర్పంచ్ సాదిరెడ్డిశ్రీను, భార్గవ్‌లు ఉన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ఉంటా



నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త

చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటానని శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని నెల్లిపూడి గ్రామంలో మంగళవారం పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఆయనకు సర్పంచ్ కె.సురేష్‌రాజు, ఎంపిటిసి తంగెళ్ళకృష్ణ, వైకాపా నాయకులు కురందాసు నానాజీ, సూరకాసుల గోవిందులతో పాటు పలువురు చేనేత కార్మికులు స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. హౌసింగ్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పద్దతి మార్చుకోకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చేనేత కార్మికులు ఎమ్మెల్యే గొల్లబాబూరావును ఘనంగా సత్కరించారు. ఈ గడపగడపకు కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, లొడగల చంద్రరారావు, శీరం నర్సింహామూర్తి, బచ్చలరాజు, గొర్లబాబూరావు, పల్ల చిన్నబ్బాయి, అయినంపూడి సురేష్‌రాజు, పేర్రాజు బాబు, పంపనబోయిన శ్రీను(మిలట్రీ) ఉన్నారు.

## వినతపత్రం అందజేసిన మత్స్యకార నాయకులు



నక్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త

మండలంలోని పెదతీనార్ల శివారు దొండవాక ఉప్పుటేరు వద్ద మృతు ్యవాత పడిన చేపలు విషయమై బాధ్యులైన వారిపై చర్యలను తీసుకోవాలని కోరుతూ, జాతీయ మత్స్యకార సంఘం అధ్యక్షులు మోసా అప్పలరాజు, జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, నియోజకవర్గ నాయకులు పిక్కి కోదండరావు, శివాజీ, అప్పలరాజు, గంగరాజులు జే.డి లక్ష్మణరావు, ఆర్.ఐ, ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

## పరవాడ పెద్ద చెరువులో చేపలు మృతి

### - ఫార్మా కాలుష్యమే కారణమంటున్న రైతులు

### - కాలుష్య నియంత్రణా మండలి అధికారుల తీరుపై నిరసన



పరవాడ, అక్టోబర్18, ప్రభాతవార్త

సాగునీటి చెరువులో ఫార్మా వ్యర్థాలు కలిశాయి. నీటి కాలుష్యం, వాయు కాలుష్యం అయ్యాయి వీటిపై చర్యలు తీసుకోండి అంటు రైతుల ఆందోళనలు కాలుష్య నియంత్రణా మండలి అధికారులకు వినిపించలేదు. కనిపించలేదు. దీంతో రైతులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న కాలుష్య నియంత్రణా మండలి అధికారుల ఉధాశీనత చెరువులో రైతులు పెంచుకుంటున్న చేపలు మృత్యువాత పడి నీటిపై తేలడంతో అధికారులు కదిలారు. మృతి చెందిన చేపలు మృతికి గల కారణాలుకోసం పరీక్షలు చేస్తాం. బాధ్యులపై చర్యలు చేపడుతామని ప్రకటనలు జారీ. ఇది పరవాడ మండలంలో ఫార్మాసిటి ప్రభావ గ్రామాల్లో పరిస్థితి. మంగళవారం స్థానిక పెద్ద చెరువులో రైతులు పెంచుకుంటున్న చేపలు మృత్యువాత పడి నీటిపై తేలడంతో రైతులు అందోళన వ్యక్తం చేశారు. తాము కష్టపడి చేపలు పెంచుకోవడం అవి పెద్దవి అవుతున్న సమయంలో ఫార్మా వ్యర్థ జలాలు చెరువు నీటిలో కలవడం కారణంగా మృత్యువాత పడుతున్నాయని రైతులు అందోళన చెందుతున్నారు. చేపల మృతికి కారణమైన ఫార్మా యాజమాన్యాలుపై చర్యలు చేపట్టాలని రైతులు ఆందోళన చేశారు. ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం తమ పరిశ్రమల నుంచి ఎక్కడ ఫార్మా వ్యర్థాలు విడుదల కావని వాటిని శుద్ది చేయడానికి ఫార్మా దవలపర్ రాంకీకి అందిస్తామని అంటున్నారు. చెరువులో ఫార్మా కాలుష్య జలాలు కలిసిపోయిన ఘటనపై తమకు సంభందం లేదని కొందరు ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు అంటున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం ఇలాగే ఫార్మా వ్యర్థాలు చెరువులో కలవడంతో చేపలు మృత్యువాత పడితే అప్పట్లో ఫార్మా పరిశ్రమ యాజమాన్యాలు ముందుకు వచ్చి తప్పు జరిగిందని ఇలాంటి తప్పు మరోమారు జరగదని అంటు రైతులకు నచ్చజెప్పారు. అయినప్పటికిని మరళ మరోసారి ఫార్మా వ్యర్థాలు చెరువులో కలవడంపై రైతులు ఉద్యమానికి సిద్దం అవుతు న్యాయపోరాటంకు కూడా సిద్దపడుతున్నారు. చెరువులో చేపలు మృత్యువాత పడిన విషయంపై పరిశీలనకు స్థానిక తహాశీల్దార్, కాలుష్య నియంత్రణామండలి అధికారులు, పంచాయితీ అధికారులు వచ్చి అక్కడ మృత్యువాత పడి నీటిపై తేలుతున్న చేపలను పరిశీలించారు. తరుచు ఫార్మా వ్యర్థాలు చెరువులో కలవడంతో నీటి కాలుష్యం ఏర్పడి భూ గర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అందోళన వ్యక్తం చేశారు. చెరువులో ఫార్మా వ్యర్థాలు కలవడానికి భాద్యులైన వారికి కాలుష్య నియంత్రణా మండలి అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. మరోవైపు చెరువుల్లో ఫార్మా వ్యర్థాలు కలుస్తున్నాయని వీటిపై బహిరంగంగా ఆధారాలు చూపిస్తామని అంటు సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ గత కొంతకాలంగా ఆందోళన చేస్తు ఉన్న కాలుష్య నియంత్రణా మండలి అధికారులు కాని, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు అధికారులు కాని పట్టించుకోకపోవడంతోనే పరిస్థితి ఇంత వరకు వచ్చిందని అంటున్నారు. పరిశ్రమల కారణంగా ఉద్యోగ, ఉపాది మాట ఎలా ఉన్నా ఫార్మా కాలుష్యంతో మాత్రం ఇప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం విష రశాయన వాసనలుతో ఈ ప్రాంతంలో నివసించే వారు ఇబ్బ ందులు పడుతునే ఉన్నారు. వీటికి తోడు చెరువుల్లో ఫార్మా వ్యర్థ జలాల కారణంగా భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యే అవకాశం ఉందని వీటిని అరికట్టాలని పలువురు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శైలజానాథ్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి గేటు హక్కు కాంగ్రెస్ నాయకులు భూర్తి ఏసు ఉపయోగించుకున్నారు. సోమవారం కర్నూల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటు వేశానని ఏసు తెలిపారు. చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేసే భాగ్యం కలగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. (ప్రభాతవార్త నక్కపల్లి)

## దొండవాక ఉప్పుటేరు ఒడ్డున చేపలు మృతి

5వపేజీ తరువాయి



విచారం వ్యక్తం చేశారు. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారి సుదర్శన రావు, జే.డి. లక్ష్మణరావులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన దొండవాక ఉప్పుటేరు వద్దకు చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఉప్పుటేరులో ఉన్న నీరు, చనిపోయిన చేపలను ల్యాబ్‌కు తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహిస్తామని ఈ.ఈ చెప్పారు. సంతృప్తి చెందని మత్స్యకారులు ఇలా మాటలు చెప్పి తప్పించుకుంటున్నారు తప్ప, న్యాయం జరగడం లేదని, ఈ.ఈని అడ్డుకున్నారు. పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసి జేఏసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ల్యాబ్ నుండి వచ్చిన నివేదిక ప్రకారం యాజమాన్యం తప్పయితే చర్యలు ఉంటాయని తెలిపారు. వీటితో పాటు సి.ఐ నారాయణరావు, ఎస్.ఐ శిరీషాలు ఉన్నారు.

**మేము తప్పుచేయలేదు - యాజమాన్యం :**

హెటిరో పరిశ్రమ వ్యర్థ జలాలను శుద్దిచేసి సముద్రంలోకి విడిచిపెట్టడమే తప్ప, ఉప్పుటేరులోకి గాని, బయటకు గాని విడిచిపెట్టే పరిస్థితి లేదని, మా వల్ల జరిగిన తప్పిదం కాదని హెటిరిలో జిఎంలు కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డిలు స్థానిక విలేకరులకు మంగళవారం తెలిపారు. మత్స్యసంపదను కాపాడటమే తప్ప పాడుచేసే ఆలోచన మాకు లేదని, కంపెనీపై లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని, ఇవన్ని పటిష్టమైన పద్దతు ప్రకారమే నడుస్తుందని తెలిపారు. ఉప్పుటేరులోకి వ్యర్థ జలాలను విడిచిపెట్టడానికి అవకాశం లేదని చెప్పారు.

# పోలీసుల వైఫల్యం...!

5వపేజీ తరువాయి

పోర్టుకు వెళుతున్న మంత్రుల వాహనాలపై జనసేన కార్యకర్తలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే.. ఆ తర్వాత ఆ ఘటనపై జనసేన నాయకులు, కార్యకర్తలను బాధ్యులను చేస్తూ పోలీసులు 70 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరపరచగా వారిలో 9 మందిని రిమాండ్‌కు తరలించగా మిగిలిన 61 మందికి బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జనసేన అధినేత పవన్ బస చేసిన నోవాటెల్ హోటల్ పోలీసులు దిగ్బంధం చేసి పవన్‌ను హోటల్‌కే పరిమితం చేయడంతో పాటుగా నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల నేపథ్యంలో విశాఖ రణ రంగంగా మారింది. దీంతో పొలిటికల్ డ్రామా హీటెక్కింది.. విశాఖలో ఏం జరుగుతుందోనన్న టెన్షన్ వాతావరణం.. పోలీసులు తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రులు ఎయిర్‌పోర్టుకు చేరుకొనే లోపే పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలకడానికి జనసేన కార్యకర్తలు భారీగా చేరుకొన్నారని, వారిని నియంత్రించడానికి తగినంత పోలీస్ బందోబస్తు ఎక్కడని ప్రశ్నలు వినిపించాయి. ఆ సమయంలోలేని పోలీస్ బంద్‌బస్తు పవన్‌ను అడ్డుకోవడానికి నోవాటెల్ హోటల్ దగ్గర ఎందుకుని జనసేన నాయకులూ, కార్యకర్తల నుంచి విమర్శించారు. విశాఖ గర్జనకు భారీఎత్తున పోలీస్ భద్రతను పెట్టిన ఉన్నతాధికారులు పవన్ కళ్యాణ్ వస్తున్నప్పుడు ఎయిర్‌పోర్టులో ఎందుకని బందోబస్తు కేటాయించలేదని విమర్శించారు. అన్నింటికన్నా వందలాది జనసేన కార్యకర్తల మధ్యలో మంత్రులు, వైసీపీ నాయకులను ఏవిధంగా పంపిస్తారని ప్రజలు ముక్కున వేలేసుకొంటున్నారు. గత రెండు రోజులుగా విశాఖలో జరిగిన ఘటనలకు పోలీసుల వైఫల్యమే కారణమని విమర్శల నేపథ్యంలో విశాఖ పోలీసులు అపఖ్యాతిని మూటకట్టుకొన్నారని సంబంధిత శాఖలోనే చర్చించుకోవడం కొసమెరుపు.

### సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటయోధుడు...

## నిత్యం జనంతో మమేకమవుతున్న 'తిప్పల'

5వపేజీ తరువాయి

తిప్పల నాగిరెడ్డికి జనం బ్రహ్మరథం పట్టారు. గడప గడపకూ వెళ్తూ.. జగనన్న అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ.... సంక్షేమ కార్యక్రమాలతో ఎవరెవరు ఎంతెంత లబ్ధిపొందారనేది కరపత్రాలు ద్వారా ఆయా ప్రజలకు వివరించారు. పేరు పేరునా పలకరిస్తూ.. జనం సమస్యల పరిష్కారానికి నేనున్నానంటూ అభయమిచ్చిన తిప్పల నాగిరెడ్డికి స్థానికులు పూలమాలలు వేస్తూ.. హారతిలతో నిరాజనం పలికారు. ఆయన ఏ గడపకు వెళ్లినా.. సరే ప్రజలు బ్రహ్మరథం పలకడం కనిపించింది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో గడప గడపకూ కార్యక్రమాన్ని హోరెత్తించారు.

## పైనాపిల్ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల పైనాపిల్‌కాలనీలో మంగళవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారితో పాటు విఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం పూజ కార్యక్రమాలతో సుమారు 56 లక్షల వ్యయంతో రోడ్లు, కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ నగరం పరిపాలన రాజదానిగా ఉంటే ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని నమ్మి జగనన్న విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. కార్పొరేటర్ సునీత విన్నపం మేరకు ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు వార్డులో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఎఈ అప్పాజీ, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ ప్రసాద్, వైకాపా నాయకులు బి.వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, పాడ్రంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 39వ వార్డు 'ప్రజాదర్బార్'లో ఫిర్యాదుల తాకిడి



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 39వ వార్డు, లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో మంగళవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో పెద్ద ఎత్తున ఫిర్యాదులొచ్చాయి. ఇళ్ళు స్థలాల పట్టాలిచ్చినప్పటికీ కొన్ని కారణాలతో స్థల పట్టాలు రాని వారికి రెండో దఫాలో వాటిని మంజూరు చేయించాలంటూ ఎమ్మెల్యే వాసుపల్లి దృష్టికి తీసుకొనివచ్చారు. పెన్షన్లు, ఆస్థి పన్ను మార్పుల కోసం పలువురు వినతిపత్రాలను అందించారు. శ్రీస్వామి వివేకానంద ఆశ్రయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధ మహిళకు ప్రమాదం కారణంగా కాలుకు శస్త్ర చికిత్స చేయాల్సివుంది. ఆ మహిళకు ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి దృష్టికి తీసుకొనిరావడంతో.. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వాసుపల్లి ఆ వృద్ధ మహిళకు తానున్నానంటూ భరోసా కల్పిస్తూ.. ఆరోగ్యశ్రీ కార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజీబ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, మైలపిల్లి ఆదినారాయణ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కుదిరిన ఎన్‌జేసిఎస్ బోనస్ ఒప్పందం

గాజువాక, అక్టోబర్18, ప్రభాతవార్త

గత రెండు నెలలుగా యాజమాన్యానికి, యూనియన్లుకి మధ్య సాగుతున్న దసరా బోనస్ ఎట్టకేలకు మంగళవారం ఒప్పందం కుదరడం జరిగిందని స్టీల్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండరామచంద్రరావు తెలిపారు. జాతీయ ఇంటక్ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన యూనియన్లు డిమాండు మేరకు 40500రుపాయలు బోనస్‌గా ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించడం జరిగింది. తక్షణమే 31వేలు రుపాయలు కార్మికులకు ఇవ్వడానికి మిగిలిన 9500రుపాయలు ఈ ఆర్ధిక సంవత్సరం మార్చి 2023లోపు ఇవ్వడానికి యాజమాన్యం, యూనియన్ల మధ్య ఒప్పందం కుదరడం జరిగిందని ఉక్కు కార్మికులకు మెరుగైన బోనస్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన సంజీవరెడ్డికి విశాఖ ఉక్కు కర్మాగారం కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబు నాయుడును కలిసిన రతన్‌కాంత్



గాజువాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని విశాఖ పార్లమెంటరీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఎస్.రతన్‌కాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖలో విద్యార్థి సమస్యలపై ఆరా తీసి తెలుసుకోవడం జరిగింది. అలాగే వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గాడు చిన్నికుమారిని తెలిపించాలని ఆదేశించారని అలాగే విద్యార్థులు సమస్యలు పై పోరాడుతున్న తీరు బాగుందని అభివర్దించారని అలాగే నిత్యం సమస్యలపై పోరాడాలని ఆదేశించినట్లు రతన్‌కాంత్ తెలిపారు.



జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్‌ను మర్యాదపూర్వకంగా విశాఖలో కలిసిన రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్తు (పాయకరావుపేట) ఉన్న దృశ్యం (పాయకరావుపేట- ప్రభాతవార్త)

## జర్నలిస్టుపై హత్యాయత్నం



గాజువాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త

గాజువాకలో జర్నలిస్టుపై మంగళవారం జరిగిన హత్యాయత్నం ఘటన స్థానికంగా సంచలనం రేపింది. వివరాల్లోకి వెళ్తే పాత్రికేయుడు పరశురాం అనే వ్యక్తిపై రేషన్ మాఫియా లీడర్‌గా వ్యవహరిస్తున్న కృష్ణ అతని అనుచరులు హత్యాయత్నం చేశారు. కృష్ణ తన స్నేహితుల ద్వారా మాట్లాడుకుందాం అంటూ పరుశురాంను గాజువాకలోని ఓ హోటల్‌కు రప్పించి అతన్ని అంతమొందించేందుకు స్కెచ్ వేశారు. ఒక్కసారిగా హోటల్ రూంలో తులుపులు మూసివేసి మూకుమ్మడిగా దాడికి పాల్పడటంతో పరశురాంకు తీవ్రగాయాలయ్యాయి. తీవ్ర రక్తశ్రావం అయి స్పృహ కోల్పోవడంతో హోటల్ సిబ్బంది ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. ఘటనపై సమాచారం అందుకున్న గాజువాక సీఐ భాస్కర్ ఆదేశాల మేరకు ఎస్సై రవి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

# ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఫ్రెండ్స్ బాడ్మంటన్ అకాడమీ క్రీడాకారులు ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ నెల 20వ తేదీన నుంచి 23వతేదీ వరకు జరగబోవు అండర్-11 సంవత్సరాలు రాష్ట్రస్థాయి బాడ్మంటన్ పోటీలకు ఎంపికైనట్లు చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మోపాడ జాన్సన్ పాలవలస రమ్య మొహమ్మద్ నిషాద్ పాతిమా వీరిని శాసనమండలి సభ్యులు, ఫ్రెండ్స్ బాడ్మంటన్ అసోసియేషన్ అద్యక్షులు ఇందుకూరి రఘురాజు అబినందిస్తూ రాష్ట్ర జాతీయ పోటీలలో విజయం సాదించి పతకాలతో జిల్లాకు రావాలని ఆకాంక్షించారు. వీరు విజయనగరం డిఎస్ఎ ఇండోర్‌స్టేడియంలో జిల్లా బాడ్మంటన్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో సింగిల్స్, డబుల్స్‌లో ప్రధమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికయ్యారని కోచ్ శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు ఎం.డి. అస్లాం, కె.సురేష్, పి.గణేష్‌లు అబినందించారు.

# వైకాపా నేత తల్లి మృతికి ఎంపి, జడ్పీచైర్మన్ సంతాపం

గరివిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక వైకాపా నాయకుడు బొంపల్లి వెంకటరావు తల్లి మృతికి విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్ సంతాపం వ్యక్తం చేవారు. ఆమె కుటుంబానికి పరామర్శించిన తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు ఇతర వైకాపా నాయకులు ఉపాద్యాయులు, పురప్రముఖులు దేశం పార్టీయులు వెంకటరావుని పరామర్శించి, వెంకటరావు తల్లి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. కొండపాలెం-4 ప్రాదేశిక సభ్యురాలు బొంపల్లి పద్మావతి అత్త, వైకాపా నేత వెంకటరావు మాతృమూర్తి నూకమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు మంగళవారం జరిగాయి.

# డిమాండ్ల ప్రభుత్వం నెరవేర్చేవరకు నిరసన తెలుపుతాం

బొబ్బిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఏపి పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో బొబ్బిలి సబ్‌డివిన్ కార్యాలయం ముందు మధ్యాహన్న భోజన సమయంలో నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జనరల్ సెక్రటరీ సిహెచ్ అప్పారావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులపై జరుగుతున్న విజిలెన్సె అధికారులు ధాడులు ఆపాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఎఇ పోస్టులు భర్తీచేయాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లుకు జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు.పూర్తిచేసిన పనులకు బిల్లు సకాలంలో చెల్లించాలని అన్నారు. సింమెంటు సకాలంలో పంపిణీ చేయాలని అని డిమాండ్ చేసారు. ఆసోసియేషన్ మెంబర్ ఏ రాజశేఖర్ రుక్మాంగద నాయుడు, జయశ్రీ. శ్రీనివాసనాయుదు. పద్మావతి,సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రలో పాల్గొన్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి

కొత్తవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త



బారత్‌జోడోయాత్ర పేరుతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర కర్ణాటక నుంచి ఆంధ్ర ప్రదేశ్, కర్నూల్ జిల్లా ఆలూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా భారత జాతీయ విద్యాసం ఘం ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.సన్యాసి పాత్రుడు ఆద్వర్యంలో నియోజకవర్గానికి చెందిన ఎన్.ఎస్.యు.ఐ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాత్రుడు మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 21 తేదీ వరకు జరిగే మహా పాదయాత్ర కొనసాగుతుందని కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సత్యవరపు యుగందర్, తరణ్, సుబ్బారావు, దిలీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాలు ప్రారంభం

రామభద్రపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల అదనపు భవన నిర్మా ణాన్ని మంగళవారం ఎమ్మె ల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పరిశీలిం చారు. అనంతరం శంబంగి ఉపాధ్యాయులతో మాట్లా డుతూ ఈ నెల 22న రాష్ట్రవిద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా ప్రారంభిస్తారన్నారు. ప్రారంభో త్సవానికి అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేటట్లు చూడాలని స్థానికులకు తెలిపారు. ఉపాధ్యాయులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, వైఎస్సార్ పార్టీ మండల నాయకులు, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు వెంట ఉన్నారు.

# ఫిజియో థెరపీ శిబిరాన్ని పరిశీలించిన ఎంపిడిఒ

బాడంగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల దివ్యాంగుల భవితలో ప్రతీ మంగళవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరం జరుగు తున్న విదానాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచ నలు చేశారు. బాడంగి మండ లంలో ఉన్న 18 ఏళ్ల వయ స్సులోపు గల దివ్యాంగులు, ఫిజియోథెరపీ అవసరం గలవారు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ చేయించిన వ్యాయామాలు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఎక్కువమంది క్యాంపునకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం దివ్యాంగుల వనరుల కేంద్రానికి సరైన వసుతులు లేవని తెలుసుకుని ఎంపిడిఒ ఒక ఫ్యాన్, రెండు ట్యూబ్‌లైట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రద్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ యామిని, ఇఒపిఆర్‌డి ప్రసాద్ పాల్గొన్నారు.

# గుడివాడలో టిడిపి బాదుడే బాదుడు

గజపతినగరం, అక్టోబరు 18 ప్రభాతవార్త



నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆరోపించారు. మండలంలోని గుడివాడ గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో మంగళ వారం బాదుడే - బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజలతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పాలనలో లోపాలను వారికి వివరించారు. ఈసందర్బంగా డాక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాట యిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో వైసిపి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పివివి గోపాలరాజు, పార్లమెంటు అధికార ప్రతినిధి బండారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు,పెద్దింటి మోహన్, గుంత్రోతు గోవింద, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డాకి నారాయణప్పుడు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్పీ సత్యానారాయణకు స్థానచలనం

## డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయమని ఆదేశాలు

విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లా అదనపు ఎస్పీ పి.సత్యనారాయణను అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఆయనను సత్వరమే బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ఆదేశాల్లో పేర్కొనడం విశేషం. ప్రస్తుతం పోలీసు వర్గాల్లో ఇదే విషయం చర్చనీయాంశంగా మారింది. సత్యనారాయణ పనితీరుపై ముందు నుంచి పలు విమర్శలు వస్తూ వచ్చాయి. అదనపు ఎస్పీగా పాలనాపరమైన బాధ్యతలను నిర్వహించే సత్యనారాయణ జిల్లా విభజన సమయంలో సరైన రీతిలో స్పందించలేదన్న విమర్శ ఉంది. కారణం ఏమైనప్పటికీ ఉన్నఫళంగా ఆయనను రిలీవ్ చేస్తూ, డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వెలువడడం గమనార్హం. కాగా దిశ పోలీసు స్టేషన్‌కు సంబంధించి డిఎస్పీ టి.త్రినాధరావును కూడా విశాఖలోని డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే అధికారికంగా ఇంకా ఎలాంటి సమాచారం అందలేదు. ఇదిలా ఉండగా గతంలో జిల్లా పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా పనిచేసిన ఒక అధికారి మళ్లీ జిల్లాకు వచ్చే ప్రక్రియలో భాగంగా ఈ తంతు జరుగుతోందన్న ప్రచారం పోలీసు వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కురుపాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. మంగళవారం కురుపాం మండల కిచ్చాడ గ్రామంలో గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిచారన్నారు. పథకాలు అమలులో వైఎస్సార్ ప్రభుత్వానికే ఘనత దక్కిందన్నారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతీ ఒక్కరికీ పథకాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉప అద్యక్షులు మరిచర్ల బాపూజీనాయుడు, రాష్ట్ర అయ్యారకల సంఘం డైరెక్టర్ విజయ్, గ్రామ సర్పంచ్ గవర లక్ష్మి, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మాజీ ఎంపిపి ఇందిరా కుమారి, ఉప సర్పంచ్ ఆదిల్, వైఎస్సార్ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, ఎంపిటిసిలు స్వామి, బంగారునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

## జైలు నుంచి వచ్చిన నాయకుడు జగన్ : జనసేన నాయకులు ఆదాడ మోహనరావు

విజయనగరం (ప్రభాతవార్త)



జనవాణి కార్యక్రమం నిమిత్తం ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన జనసీరాజనం చూసి ఓర్వలేకే వైఎస్ఆర్ సీపీ నాయకులు జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగిందని జనసేన నాయకులు ఆదాడ మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు పెట్టిన ఉత్తరాంధ్ర గర్జన విఫలమవడంతో జనసేనపైన, నాయకులపైన, జనసైనికులపైన బురదచల్లే ప్రయత్నాలు చేసి, అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. అధికర మదంతో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను పావుల్లా వాడుకొని అధికారాన్ని దుర్వినియోగపాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడేది లేదని, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మేమంతా యుద్ధానికి సిద్ధమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జగన్‌లా జైలు నుండి రాలేదని, ప్రజల నుండి బలమైన సిద్ధాంతాలతో వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. అందుకే జనసేనలో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేకపోయినా ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పట్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), పత్రి సాయికుమార్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం

విజయనగరం (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం మంగళవారం సాయంత్రం పెద్ద చెరువులో మంగళవాయిద్యాల నడుమ, సంప్రదాయబద్దంగా, కన్నుల పండువగా జరిగింది. పైడిమాంబ తాను వెలసిన స్థలం పెద్ద చెరువులో హంస వాహనంలో ముమ్మారు విహరించారు. ఈ అపూర్వ దృశ్యాన్ని చూసి భక్తులు పులకించారు. నిర్ణీతముహూర్తంలో పైడితల్లి ఆలయం నుండి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో తిరువీధోత్సవం నిర్వహించి పెద చెరువు పడమటి భాగానికి చేర్చారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహన పడవపై తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఏపీ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, జిల్లా మత్స్యశాఖాధికారి నిర్మలాకుమారి, దేవాదాయ శాఖ ఆర్‌జెసి ఎన్‌వీఎస్ఎన్ మూర్తి, పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఇఒ బి.హెచ్.వి.ఎస్.ఎన్.కిషోర్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, వేదపండితులు, పలువురు పాలకమండలి సభ్యులు, అధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరంగా ఉత్సవాన్ని నిర్వహించారు.

# 17వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

## సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం (ప్రభాతవార్త)



నగరంలోని 17వ డివిజన్ ఆశపు వీధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొ న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్బంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ పధకాలతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వ పధకాలు అందే విధంగా చూడడం వల్ల ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉందన్నారు. సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి ఆశీస్సులు అందించాలని ప్రజలను కోరారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏ వీధికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా ముఖ్యంగా మహిళల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అన్ని వర్గాలకు సమ న్యాయం చేకూర్చే విధంగా పధకాలు పంపిణీ చేస్తూ వైసీపీ పార్టీ ప్రజలకు మరింత చేరువైందని అభి ప్రాయాన్ని వ్యకతం చేశారు. సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ ఆశపు సుజాత పాల్గొన్నారు.

# 6న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

గరివిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఆర్యవైశ్య వధూవుల పరిచయ వేదిక కార్యక్రమం నవంబర్ 6న విజయనగరంలో గల సుజాత కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్యవైద్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్ఎస్.ఎన్.గుప్తా తెలిపారు. అక్టోబర్ 20వ తేదీన దరఖాస్తుల తుది గడువుని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు 9247866246 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

# 31లో ఎన్ఎస్‌పి పోర్టల్ నమోదు చేయాలి

పార్వతీపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 31తేదీ లోగా ఎస్ఎస్.పి. పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.డి.వి.రమణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్.ఎం.ఎస్.కు ఎంపికై ఇప్పటి వరకూ పోర్టల్‌లో నమోదు చేయని విద్యార్థులు 31వ తేదీలో నమోదు చేసేందుకు గడువు పెంచారని ఆయన పేర్కొన్నారు.

# మ్యాపింగ్ తప్పనిసరి



పార్వతీపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా వైద్య సిబ్బంది మ్యాపింగ్ జరగాలని ప్యామిలీ పిజిషియన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ పి.నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 21 నుంచి ప్యామిలీ పిజిషియన్ విదానం అమలులోకి రానున్న దృష్ట్యా మంగళవారం జిల్లాలో నాగేశ్వరరావు సందరి ్శంచారు. ఈ సందర్బంగా స్థానిక ఎన్జీఒ సమావేశ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు అద్యక్షతన వైద్యాధికారులకు నిర ్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 21వతేదీ నుంచి ఫ్యామిలీ డాక్టర్ విదానం ప్రారంభమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సచివాలయాల వారీగా ఎస్.ఎం.లు, సి.హెచ్.ఒలు మ్యాపింగ్‌పై సి.హెచ్.సి.ల వారీగా సమీక్షించారు. హెల్త్ వెల్నెస్ క్లినిక్‌లలో ఉండాల్సిన మందులు, పరీక్షల పరికరాలు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. ఇందులో సి.హెచ్.వైద్యుడు, ఎం.ఎల్.హెచ్.పి సచివాలయ ఎ.ఎన్.ఎం ఒక బృందంగా ఉంటారని, 104 వెళ్ళే గ్రామంలో ఉదయం హెల్త్ క్లినిక్ నిర్వహించి ఒ.పి నిర్వహించి తరువాత కదలేని స్థితిలో ఉన్న రోగులను పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె.జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ దవళ బాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన అధికారి టి.జగన్మోహనరావు, పార్వతీపురం, సీతంపేట, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒలు దుర్గాభవాని, విజయ, పార్వతి, ఎపిడి మియాలజిస్టు అనిల్ పాల్గొన్నారు.

# వాయిదా మీరిన రుణాలపై లీగల్ చర్యలు : డిసిసిబి సిఇఓ జనార్ధన

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



జిల్లాలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల్లో వాయిదా మీరిన రుణ బకాయి వసూళ్లపై లీగల్ చర్యలు చేపట్టాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.జనార్ధన తెలిపారు. ఈమేరకు సంబంధిత రుణగ్రస్తుల జాబితాలను సిద్ధం చేసుకుని లీగల్ యాక్షన్‌కు సిద్ధం కావాలని ఆయన చెప్పారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో లీగల్ యాక్షన్‌పై డీసీసీబీ సేల్స్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్‌కు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీ బ్రాంచ్‌ల పరిధిలో సంఘాలవారీగా రుణగ్రస్తుల జాబితాలను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ డిజిఎం వాసు, డీసీసీబీ నోడల్ ఆఫీసర్ జి.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

# నేడే మండలస్థాయి క్రీడా పోటీలు

గజపతినగరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక ఆర్‌సిఎం క్రీడామైదానం లో ఒక రోజు మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల వ్యాయామ ఉపాధ్యా యులు సీనియర్ పిడి సి.హెచ్. సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ పోటీల ద్వారా ఎని మిది క్రీడాంశాలకు సంబందించిన మండలస్థాయి జట్లను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. మండలస్థాయి జట్లు ఈ నెల 27,28 తేదీల్లో నియోజకవర్గస్థాయి పోటీల్లో తలపడనున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ పోటీలను ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గారతవులు ప్రారంబించనున్నట్లు తెలిపారు.

# వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు గొప్ప సాంప్రదాయం

## నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త

మరణించిన వ్యక్తుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించడం, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప సాంప్రదాయ మని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన స్వర్గీయ మద్దిల రాము 7వ వర్ధంతి వేడుకలు ఆ గ్రామంలో మంగళవారం జరిగాయి.ఈ సందర్భంగా రామారావుతో పాటు గ్రామ పెద్దలు, కుటుంబీకులు, పలువురు ఉపాధ్యాయులు రాము చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ మరణించి వ్యక్తుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి వారిని గుర్తు చేసుకోవడం వల్ల ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు.రాము వర్ధంతిని పురస్కరించుకుని గ్రామంలో గతంలోనే ఆయన సోదరుడు మద్దిల సన్యాసిరావు ఆధ్వర్యంలో మహా త్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం మంచి కార్యక్రమమని అన్నారు. రాము వర్ధంతిని పురస్క రించుకుని గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కొత్తల శంకరరావును ఘనంగా సత్కరించారు. గరివిడి మండలం కుమరాం పాలవలస ప్రాధమిక పాఠశాలలో పనిచేస్తున్న శంకరరావు ఉత్తమ బోధన చేయడం తో పాటు ఇప్పటికి 46 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడాన్ని ప్రశంసిస్తూ వైస్ చైర్మన్‌రామారావు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి,రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిల సన్యాసిరావుతో పాటు మద్దిల వాసు, పోలుబోతు నారాయణమూర్తి ,వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారా యణమూర్తి,నల్లి బంగారు చంద్రశేఖర్, గరివిడి మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, సిపిఐ నెల్లిమర్ల నియోజక వర్గ నాయకుడు తాలాడ సన్నిబాబు, సామాజిక సేవకుడు సుద్దాపు శంకర రావు, ఉపాధ్యాయులు తాలాడ మహేష్, కడలి సత్యసాయిగణేష్, సుంకర మోహనరావు, మద్దిల సత్య నారాయణ,ఆరిపాక బాబూ విశ్వేశ్వరరావు , మద్దిల సూరిబాబు, ఉన్నత పాఠశాల పిఎంసి చైర్మన్ కాళ్ల విజయ్‌కుమార్, విజయదుర్గ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మద్దిల కృష్ణారావు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవాలు కాదు ముఖ్యం

పాచిపెంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ప్రజలకి అవసరమైన పనులు మంజూరు చేసే వారి అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రారంభోత్సవాలు ము ఖ్యం కాదని డిప్యూటీ సిఎం రాష్ట్ర గిరిజనశాఖ మాత్యులు పీడిక రాజన్న దొర అన్నారు. మండలం లో మారుమూల ఏజెన్సీ సమీపంలో గల రాయిగుడి వలస గ్రామంలో మన ప్రభుత్వం గడపగడప కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందినవి లేనివి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు విలేకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్ళి వివరించారు. పార్టీలతో సంబందం లేకుండా పార్టీలు కతీతంగా గడప గడపకు వెళ్ళి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారి అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. దేశంలో ఏ సిఎ చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలను కలుపుకుంటూ వారికి అవసరమైన సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజల సంక్షేమమే ముఖ్ యం తప్ప తమ స్వార్థానికి వినియోగించుకోవడం తప్పు అన్నారు. దేశం పార్టీ వారు వైఎస్సార్ ప్రభుత ్వం చేసిన అభివృద్ధిని చూడలేక పోవడం విమర్శలు చేయడం సమంజసం కాదని ఆయన సున్నితంగా తిప్పికొట్టారు. నేను ఎమ్మెల్యేగా పలు మార్లు ఎన్నికైనప ్పటికీ వైఎస్సార్ ప్రభుత్వం అధికారం లేనప్పటికీ అప్పట్లో దేశం పార్టీ అదికారం ఉన్నప్పుడు నేను ఎప్పుడూ దేశం పార్టీ వారు చేసిన పనికి అభివృద్ధికి కించపరచ లేదన్నారు. అలాగే మండలంలో తాడూరు, రాయిగుడ్డివలస పంచాయతీలలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపిడిఒ లక్ష్మీకాంతం, మండల ఉపాధ్యక్షులు రవీంద్ర, ఎంపిపి ప్రతినిధి వీర నాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు టి.గౌరీశ్వరరావు, కొటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పల నాయుడు, పాచిపెంట ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు పలువురు గిరిజన ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయండి.. వికేంద్రీకరణ కాదు

## బాదుడే బాదుడులో మాజీ కేంద్రమంత్రి అశోక్

విజయనగరం (ప్రభాతవార్త)



ప్రజల దృష్టిని మరల్చేందుకే వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పల్లవిని అందుకుందని మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్ గజపతిరాజు ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని 22వ డివిజన్‌లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని పలువురు ప్రజలను ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పదే పదే వికేంద్రీకరణ మంత్రం జపిస్తున్న వైసీపీ ప్రభుత్వం, నాయకులు చేతల్లో ఎక్కడా చేసింది లేదన్నారు. నిధులు, అధికారాల్లో వికేంద్రీకరణ కనిపించలేదన్నారు. ఇదంతా ప్రజల దృష్టిని దారిమళ్లించేందుకు వైసీపీ ప్రభుత్వం ఆడుతున్న డ్రామా అని ప్రజలు గ్రహించాలన్నారు. మహనీయులను భావితరాలు గుర్తించుకునేందుకు పేర్లు పెడుతుంటారని అంతేకానీ భూమి ఇచ్చేవారి పేరు పెడతారా అని ప్రశ్నించారు. చాలా వాటికి మహనీయుల పేర్లు పెడతారని అయితే ఆ పేర్లు పెట్టిన వాటికి వారు స్థలం ఇచ్చినట్లా అని అన్నారు. పేర్లు మార్చే సంస్కృతి సరైనది కాదన్నారు. వికేంద్రీకరణ అంటే తలను మూడు ముక్కలు చేయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, డివిజన్ నాయకులు మాజీ కౌన్సిలర్ కంది మురళీనాయుడు, మాజీ కౌన్సిలర్ పైడిరాజు, అనురాధా బేగం, భాష, మహేష్, పలువురు తెలుగు యువత నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారి ఇందిరా రమణి ఆకస్మిక మృతి

## సంతాపం తెలిపిన జిల్లా కలెక్టర్, జెడ్పి చైర్మన్, జిల్లా అధికారులు

విజయనగరం (ప్రభాతవార్త)



జిల్లా పంచాయతీ అధికారి జి.ఇందిరా మరణి (50) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక రింగ్ రోడ్డులోని నివాసంలో ఉంటున్న ఆమె ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఆకస్మాత్తుగా అనారోగ్యానికి గురికావడంతో కుటంబ సభ్యులు తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే పరీక్షించిన వైద్యులు ఆమె మృతి చెందినట్లు ప్రకటించారు. డిపిఒ ఇందిరా రమణి మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ సూర్యకుమారి దిగ్భ్రాంతికి గురై ఆసుపత్రికి చేరుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఉదయాన్నే ఆసుపత్రికి చేరుకొని ఆమె మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అలాగే డిపిఒ ఇందిరా రమణి మృతికి పలువురు జిల్లా అధికారులు సంతాపం తెలిపారు. మధ్యాహ్నం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్మశాన వాటికలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

## అప్పలరాజుపురంలో సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



చీడికాడ మండలం అప్పలరాజు పురం గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని పరిశీలించారు. అవరసమైన సలహాలు సూచనలు వారికి సూచించారు.

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా చేసుకొని

## సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



91వ వార్డు పరిధిలోఏని బెహారా భాస్కర్‌రావు ఆద్వర్యంలో భాజీ జంక్షన్ ఎస్సీ కాలనీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం (రైల్వే ట్రాక్) దగ్గర 8.30 లక్షలు కమ్యూనిటీ హాలు రిపేర్ వర్క్స్ కు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని విశాఖ పశ్చిమ నియోజకవర్గం శంకుస్థాపన చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా చేసుకొని అనే సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ తన నియోజకవర్గం పరిధిలో ప్రతి ఇంటికి



తిరుగుతూ అందరిని సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పలస్వామి నాయుడు, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు నమ్మి శ్రీను, ఎస్సీ కాలనీ పరిధిలోని ఎస్సీ సంఘం నాయకులు, సీనియర్ నాయకలు కార్యకర్తలు, మహిళలు, యువత, ఆర్పీలు అనుబంధం సంఘ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు సహాయం అందించిన సంపంగి శ్రీను

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు సీతంపేటకు చెందిన ఆర్ పుణ్యవతి గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. వారిని ఆదుకోవాలని సదుద్దేశంతో సింహాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్ సంపంగి శ్రీనివాసరావు ఆ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందజేయాలని సంకల్పించారు. ఈ మొత్తాన్ని 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్‌రాజు చేతుల మీదుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, కె చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి బ్యాంక్ అవార్డుల పంట

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ ఫ్రంటీయర్స్ ఇన్ కో-ఆపరేటివ్ బ్యాంకు 2022 అవార్డులు లభించాయి. ఈనెల 15 నుంచి రెండు రోజుల పాటు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సిటీలో జరిగిన 16వ వార్షిక జాతీయ కోఆపరేటివ్ బ్యాంకింగ్ సమిట్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ (నెఫ్‌కబ ) (ఎన్ఏఎఫ్‌సియుబి) ముఖ్యకార్యానిర్వాహణాధికారుల రౌండ్ టేబుల్ సమావేశాలు సందర్భంగా కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకుకు మూడు అవార్డులు లభించాయి. దీనిలో భాగంగా సీఈవో కె శ్యామ్‌కిషోర్‌కు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ అవార్డు ఐటీ విభాగాధిపతి ఎన్ శ్రీనివాస్‌కు బెస్ట్ లీడర్‌షిప్ అవార్డు హెచ్‌ఆర్ మేనేజర్ ఎస్ ఎం జి శ్రీనివాస్‌కు బెస్ట్ హెచ్‌ఆర్ ఇనోవేషన్ అవార్డులు దక్కాయి. బ్యాంకుకు ప్రతిష్టాత్మకమైన అవార్డులు లభించడం పట్లత వారు చేసిన కృషి సిబ్బంది అందించిన సేవలు, ఖాతాదారుల అభిమానమే కారణమని బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు పిరఘునాధరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కయ్యపాలెంలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో వీరు ముగ్గురుని చైర్మన్ అభినందించారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పారపూడి రవి నియామకం

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పారంపూడి రవి నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గుర్రం సంజీవరెడ్డి ఆయన సేవలను గుర్తించి ఆయన 1992 నుంచి జిల్లా ఐఎన్‌టియుసిలో కీలక పదవులు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డు పొందిన ఆయనకు ఈ పదవి రావడం కార్యకర్తలు కార్యకర్తలతో పాటు పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ రంగంలో నేషనల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్‌సి ఎంప్లాయిస్ యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీగా ఉండి కార్మిక హక్కుల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. నాకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ గుర్రం సంజీవరెడ్డి గుర్తించి పదవి ఇవ్వడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరింతగా కార్మిక హక్కుల కోసం ఉద్యమ దశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఆచార్య రామకృష్ణకు సన్మానం

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్ర కళాపరిషత్ గణిత విభాగంలో ఆచార్యులుగా పని చేస్తున్న కెప్టెన్ డాక్టర్ రామకృష్ణను ఆంధ్రప్రదేశ్ కళాశాల విభాగ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఘనంగా సన్మానించారు. మంగళవారం విజయవాడలో జరిగిన సభలో ఈ సన్మాన వేడుకలు ఎం కన్వెన్షన్ హాల్ నందు జరిగాయి. ఇటీవల డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థులకు అవసరమైన యానాలిటికల్ స్కిల్స్‌పై రచించిన, ఎడిటర్‌గా వ్యవహరించినందుకు ఈ అవకాశం ఆచార్య రామకృష్ణ మాస్టర్ ట్రైనింగ్‌గా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో శిక్షణ పొంది విశాఖలో నాలుగు జిల్లాల నుంచి వచ్చిన అధ్యాపకులకు అనలిటికల్ స్కిల్స్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సేవలకు గుర్తింపుగా ఆచార్య రామకృష్ణకు ఈ సన్మానం దక్కింది. డాక్టర్ ఎన్.రామకృష్ణ సేవలు అందించడంతో పాటు ఏఏ గణిత విభాగంలో పేరొందిన ఆచార్యునిగా తన సేవలు ప్రశంసనీయమని వివిధ జిల్లాలకు చెందిన అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా రామకృష్ణను అభినందించారు ఆచార్య ఎస్ రవికుమార్, ఆచార్య జి.నానాజీరావు, ఆచార్య సిహెచ్ శ్రీనివాసరావుపాల్గొన్నారు.

## విశాఖ మహిళా కళాశాలలో మినీ జాబ్ మేళా

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల జెకెసి, ఏపిఎస్ఎస్‌డిసి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ) ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా నిర్వహించిన మినీ జాబ మేళాలో రాన్‌స్టేండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెక్‌విస్సర్స్, సాఫ్ట్‌వి పివిటి లిమిటెడ్, ఈజీఎస్, ఇన్‌ఫ్రోటెక్ పివిటి లిమిటెడ్ జాన్సన్ లిఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 259 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ శోభారాణి తెలిపారు. సుమారు 44 మందికి ఉద్యోగాలకు అర్హత లభించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా అధికారి కె సాయికృష్ణ చైతన్య, ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి సుబ్బిరెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రమేష్‌నాయుడు, ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ కె ప్రశాంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ హైమావతి, ఏజిఓ డాక్టర్ కె సుధ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం : యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు







యలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం ఎలమంచిలి మండలం పులపర్తి సచివాలయం పులపర్తి గ్రామంలో యలమంచిలి శాసన సభ్యులు యువి రమణ మూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం ప్రతీ ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వాలంటీర్లకు సచివాలయము సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను యువ నాయకులు తేజ చేతుల మీదుగా వాలంటీర్లకు అందించడమైనది ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతి నిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ నోట విన్న జగన్ మాటే... ఏ బాటలో వెళ్ళిన సీఎం జగన్ సంక్షేమ బావుటే : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం మాడుగుల-2 సచివాలయం పరిధిలోని ఎమ్.గదబూరు గ్రామంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహణలో భాగంగా మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు నాడు-నేడు కార్యక్రమంలో 11.36 లక్షల రూపాయలతో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో చేపట్టిన ఆధునీకరణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిధులు మంజూరు విషయంలో గ్రామాల తాగు నీటి అవసరాల నిమిత్తం పదివేల లీటర్ల సామర్ధ్యంతో మంచి నీటి ట్యాంక్ నిర్మణానికి అధికారులను ఆదేశించారు. కనికరమత కాలనీలోని సీసీ రోడ్డు కామ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులను కేటాయించారు. గ్రామంలోని అత్యవసర పనుల నిమిత్తం 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు త్వరితగతిన ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గ్రామస్తులకు తెలిపారు.

### ఆధ్యాత్మిక శోభ

గడప గడపకు మన కార్యక్రమంలో మంత్రి మొదట శ్రీ మోదమంబా అమ్మవారిని దర్శించుకున్నారు. కనికరమత కాలనీలోని చర్చ్‌లో ప్రార్ధనలు చేశారు. కుల, మతాలకతీతంగా ఒకరికొకరు సహకరించుకుంటూ మంత్రి ముత్యాలనాయుడు పర్యటనకు బ్రహ్మరథం పట్టారు.





### నేను ఉన్నాననే భరోసా

దివ్యాంగులను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను వృద్ధులను మంత్రి ముత్యాలనాయుడు ప్రత్యేకంగా పలకరించి శ్రద్ధగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్న పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం వైద్యో నారాయణ హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్య రంగంలో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని పశ్చిమ నియోజకవర్గం వైసీపీ నాయకులు సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి 89వ వార్డు పరిధిలోని చంద్రనగర్ గ్రౌండ్ వద్ద దొడ్డి కిరణ్ సమక్షాన ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి సంబంధిత వార్డు ముఖ్యనాయకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 125 మంది పేషెంట్లు తమ పేర్లను రిజిస్టర్ చేయించుకొనీ ఉచితంగా గుండెకు సంబంధించిన పరీక్షలను చేయించుకున్నారు. ఈ ఉచిత గుండె వ్యాధి వైద్యశిబిరంలో స్థానికంగా నివాసం ఉంటున్న ఆర్ యోగిత 2 సంవత్సరాల వయస్సు పాపకు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉన్నామని ఆనంద్‌ని వారి పేరెంట్స్ ఈ శిబిరనందు సంప్రదించగా వారికి వైద్యసహాయం నిమిత్తం తమవంతు కృషి చేస్తామని అండగా ఉంటామని ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కర్ మళ్ళ శ్రీను, అయితంశెట్టి గోపి, ఆళ్ల పైడిరాజు, 56వ వార్డు ఇంచార్జి శ్రీనివాస్, 90వ వార్డు నమ్మి శ్రీను, 92వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పలస్వామినాయుడు, 89వ వార్డు పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆర్పీలు అనుబంధం సంఘ నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన

అల్లిపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



బురుజుపేటలో వేంచేసిన మహిమగల అమ్మవారు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణపుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు జరిగింది. ఈ పూజలో నలుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము 1116/-ల ఈ పూజకు దంపతలను లేక ఇద్దరిని అనుమతించబడునని, ప్రతీ మంగళవారం జరుగుతుంది, ఆసక్తిగల భక్తులు యూనియన్ బ్యాక్ ఆఫ్ ఇండియా, కోత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081 లో చెల్లించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారుమీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్ ఈ క్రింది వాట్సాప్ నెంబర్లు 8985515989, మెయిల్ ఐడి ఎన్‌డో-ఈఓ కనకాఎట్‌ది రేట్‌ఆఫ్‌జీఓవి.ఇన్ ద్వారా పంపవచ్చును అని తెలిపారు. ఈపూజలో ఆలయ కార్యనిర్వహణాధి కారిణి కె శిరిష , సహాయ కార్యనిర్వహణాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విసిటిపిఎల్‌తో గీతం బిజినెస్ స్కూల్ ఎంఓయు

రుషికొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిటిపిఎల్)తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ మంగళవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర విసిటిపిఎల్ డిప్యూటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనిల్‌నారాయణ్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఎంఓయులో భాగంగా విసిటిపిఎల్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను (మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్) గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రత్యేకంగా రూపొందించి నిర్వహించనున్నదని ప్రొఫెసర్ అమిత్‌భద్ర తెలిపారు. గీతం విద్యార్థులకు లైవ్ ప్రాజెక్టులపై శిక్షణ, విసిటిపిఎల్ నిపుణులతో ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన వెల్లడించారు. ఈ పరస్పర మేధో సహకారం అత్యుత్తమ మానవ వనరులను దేశానికి అందించడానికి సహాయ పడగలదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎమ్‌డిపి నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని గౌరవిస్తే సుస్థిర జీవనం : గీతంలో బ్రహ్మకుమారి జయంతి

రుషికొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మానవ జీవితం ప్రశాంతంగా, ఉన్నతంగా, సుస్థిరంగా కొనసాగాలంటే పర్యావరణాన్ని ముఖ్యంగా ప్రకృతిని గౌరవించడం నేర్చుకోవాలని ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థల డిప్యూటీ చీఫ్ బ్రహ్మకుమారి జయంతి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ప్రకృతితో సహజీవనం చేయాలి తప్ప మనుగడ కోసం అవసరం లేకున్నా ప్రకృతిని నాశనం చేసి ఆక్రమించకోవడం మానవ శాంతికి విఘాతం అని ఆమె పేర్కొన్నారు. ఆధ్యా త్మిక మార్గంలో ప్రతి ఒక్కరు అంతర్ముఖంగా తమ అవసరాలను గుర్తించాలని ప్రకృత నాశనానికి కారణమయ్యే ప్రతి వస్తువును కొనుగోలు చేసేముందు ఆ వస్తువ లేకుండా జీవించగలమా అనేది విశ్లేషించుకోవాలన్నారు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం ద్వారా శాంతియుత జీవనం సాధ్యపడుతుందన్నారు. సాత్విక ఆహారం తీసుకోవడం ద్వారా జీవితంలో అధిక శాతం రుగ్మతులు దూరం అవుతాయన్నారు. సహజ వనరులను సంరక్షించుకోవడం మానవ మనుగడకు అవసరమన్నారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గీతం జిమ్‌సర్ ఆసుపత్రి ఆవరణంలో బ్రహ్మకుమారి జయంతి, గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మొక్కలు నాటారు.

## ఏయూతో ఇథియోపియా విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం



### సంయుక్త భాగస్వామ్యం దిశగా ఎంఓయూ

ఏయూ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఇథియోపియాకు చెందిన వోల్కైట్ యూనివర్సిటీ ఆఫ్ ది ఇథియాపియా అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూపాలక మండలి సమావేశం మందరంలో శృస్స్ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సమక్షంలో నిర్వమించిన కార్యక్రమంలో ఒప్పందం పత్రాలపై సంతకాలు చేశారు. ఏయూ విద్యా విభాగంతో కలిసి పనిచేసే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నార.స్టూడెంట్ ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం సంయుత్తంగా పరిశోధనలు నిర్వహణ, విదేశీ విద్యార్థులకు విద్య అవకాశాల కల్పన తదితర అంశాలలో కలిసి పనిచేసే దిశగా ఈ అవగాహన ఒప్పందం నిలుస్తుంది. రెండు విద్యాసంస్థలు సంయుక్తంగా సదస్సులు వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాయి ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, విద్యా విభాగాధిపతి ఆచార్య టి షారోన్ రాజు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం వి ఆర్ రాజు, వోల్కైట్ యూనివర్సిటీ ఆఫ్ ది ఇథియోపియా ప్రతినిధి జెబీ బికిలి పాల్గొన్నారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో అఖండ సరస్వతీ రాజా శ్యామలా హయగ్రీవ యజం

**మాధవధార, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ పురోహితులు బ్రహ్మశ్రీ ప్రముఖ వేదాధ్యయన అష్టలక్ష్మి అమ్మవారి ఉపాసకులు శ్రీజాడ జగదీష్ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సత్య విద్యా సంస్థల చైర్మన్ బొత్స సత్య నారాయణ, సత్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొత్స ఝాన్సీలక్ష్మిచే పూజోత్సవాల సంరంభం జరిగినది. ఈ పూజలో గణపతి, శ్యామల, సరస్వతీ, పరమేశ్వర మహా మృత్యుంజయ జపం, హయగ్రీవ దేవులకు షోడసోపచార పూజ, సహస్ర నామార్చన, రుద్రాభిషేకము, నిత్య చండీ హోమం నైవేద్య సమర్పణ శాస్త్రోక్తముగా విద్యార్థులచే చేయించడమైనది. విద్యార్థుల, అధ్యాపకేతర, అధ్యాపకుల సర్వతోముఖాభివృద్ధికి ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధికి ఈ పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు బొత్స ఝాన్సీలక్ష్మి తెలియచేశారు. ఈకార్యక్రమంలో హెచ్చు సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ వర్గం పాల్గొనడం ఎంతో సంతోష కారకమనీ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు పేర్కొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో పల్లవికి ద్వితీయ స్థానం

**మాధవధార, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మొదటి సంవత్సరము బిఎ డిగ్రీ చదువుతున్న కుమారి ఎస్.పల్లవి గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్‌లో జరిగిన నేషనల్ గేమ్స్ 2022లో వెయిట్ లిఫ్టింగ్‌లో 64 కేజీల విభాగంలో సీనియర్ వింగ్‌లో ద్వితీయ స్థానం సంపాదించి రజిత పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ, కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి తదితర అధ్యాపకులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి భారతదేశానికి విజయనగరం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఝాన్సీ లక్ష్మి ఆకాంక్షించారు. పల్లవికి ప్రోత్సాహక బహుమతిగా నగదును బహుకరించారు. కళాశాల తరపున ఎటువంటి సహాయం కావాలన్నా పల్లవికి అందిస్తామన్నారు.

## వెలుగు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న వివోఏలు

**పాడేరు, అక్టోబర్18 ప్రభాతవార్త**



పాడేరు మండలంలో మంగళవారం ధర్నా కార్యక్రమంలో భిక్షాటన చేస్తూ విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వంకి తమ గోడును తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు మాట్లాడుతూ వివోఓలకు కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, గ్రేడింగ్ పేరుతో జీతాలకోత విదించరాదని, 45 సంవత్సరాలు వయసు పరిమితి రద్దు చేయాలని, సంఘాల మెర్జ్ పేరుతో విఓఎలను తొల గించవదు అని, పురుషులను తొలగింపు విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ధరలకు అనుగుణం గా వేతనాలు పెంచాలన్నారు. జిల్లా అధ్యక్షులు ఆర్.భాను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వివోఓలు లీల, ప్రసాద్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రపట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా ఆదివాసీ నిలబడాలి

### ఆదివాసీ జేఏసీ సలహాదారు కోడా సింహాద్రి

**పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఖాళీ అయినపట్ట భద్రుల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర విశాఖపట్నం పట్టభద్రుల నియోజక వర్గంనుంచి ఈసారి ఈ నియోజక వర్గంలో ఆదివాసీ పట్టభద్రులలో ఒకరు ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీలో ఉంటే మంచిదని ఆదివాసీ జేఏసీ సలహాదారు కోడా సింహాద్రి తన బలమైన అభిప్రాయాన్ని వెల్లడించారు. శాసన మండలిలో ఆదివాసీలవాణీ వినిపించడానికి ఒక చక్కటి బలమైన రాజ్యాంగ వేదికని అభిప్రాయపడ్డారు. శాసన మండలి వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి నేటివరకూ ఆదివాసీలకు ప్రభుత్వాలు గానీ, వివిధ పార్టీలుగానీ ఆదివాసీ పట్టభద్రులను ప్రోత్సహించక పోవడం విచారించదగ్గ విషయం అని కోడా సింహాద్రి అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానపార్టీలు ఈ ఎన్నికలలో ఆదివాసీ పట్టభద్రులకు భరిలో నిలబెడితే ఆదివాసీలకు మేము ఉన్నామనే భరోసా మరింత పెరిగేదని తమ అభిప్రాయాన్ని పాత్రికేయుల ముందుఉంచారు. షెడ్యూల్, నాన్ షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసీలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆదివాసులకు కేటాయించే సంక్షేమ పథకాలు, రాయితీలు సక్రమంగా అమలు జరిగేలా ప్రాతినిధ్యం చేయడానికి, గిరిజనుల్లో అక్షరాస్యత పెరుగుతున్న నేపథ్యంలో దానికి తగ్గట్టుగానే ఉద్యోగ నియామకాలు చేపట్టుటకు తగు కార్యాచరణ రూపొందించి ప్రభుత్వాల దృష్టికి తీసుకు పోవడానికి మండలిలో ఆదివాసీ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఉంటే మంచిదని తన ప్రగాఢ విశ్వాసాన్ని కోడా సింహాద్రి పాత్రికేయులముందు ఉంచారు. ఈ విషయంపై పార్టీలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా, నాయకులకు అతీతంగా రాజకీయ నాయకులు, మేధావులు, ఉద్యోగులూ, విద్యార్థులు ఆలోచన చేయవలసిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ఆదివాసీలు అందరూ కలసి ఒక అభ్యర్థిని పట్ట భద్రుల ఎన్నికలలో నిలబెడితే మంచిదని, ఆదిశగా ఆదివాసీలందరూ ఆలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు.

## 10కిలోల గంజాయి పట్టివేత : ఒకరి అరెస్టు

**జి.మాడుగుల, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



పాడేరు రోడ్ మార్గంలో మత్స్యపురం జంక్షన్ వద్ద రెండు బైకులు పై మంగళవారం గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మత్స్యపురం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు బైకులపై పది కిలో గంజాయిని పాడేరు వైపు ఇద్దరు వ్యక్తులు తరలిస్తుండగా ఇందులో ఒకరు పరార్ కాగా మరొకరు పట్టుబడ్డారు. కరకపల్లి గ్రామానికి చెందిన మజ్జి ప్రసాద్‌ను పోలీసులు అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఇందులో మరొకరు తప్పించుకున్నారు. ఏఎస్ఐ డి.చిట్టిబాబు కేసు నమోదు చేసి నిందితుల్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుకు అవగాహన కల్పించాలి: మండల టీడీపీ నాయకులు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం క్రిముఖిపుట్టు పంచాయితీ పరిధిలో గల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రామాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ పంచాయితీ గ్రామ స్థాయిలో ఎవరైతే డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పట్టభద్రులు ఎవరైతే ఉన్నారో ఓటును వినియోగించాలని ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ తరపున బలపరచిన గాడు చిన్ని కుమారి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాంగి శాస్త్రిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బలరాం, అర్జున్, ధనుర్జయ్, నీలకంఠ పాత్రో, మండల టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు పెలమల చిరంజీవి, రామారావు, తిరుపతిరావు, కామేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వైసిపి నాయకుల చేరికలు

### అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం క్రిముఖిపుట్టు పంచాయితీ పరిధిలో గల దాసరిపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సుమారు వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారుగా 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు మాట్లాడుతూ ఇంత నీచమైన పాలన ఎన్నడూ లేదని ప్రజా సమస్యలు గాలికి వదిలి అరాచక పాలన రాష్ట్రంలో సాగుతుందని గ్రామాలలో కనీసం ఒక సీసీ రోడ్లు, డ్రైనేజ్, మంచినీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలవటం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతి ఒక్కరూ చూస్తున్నారని ప్రతి ఒక్కరూ కలిసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు నీలకంఠ పాత్రో, పెలమల చిరంజీవి, ధనుర్జయ్, అర్జున్, రామన్న, బుద్దన్న, సీతారామ్, జగన్నాధం, మహిళ కార్యకర్తలు అరుణకుమారి, సీతమ్మ, నీలమ్మ, రాజేశ్వరి, సునీత, సోమేశ్, సోమలమ్మ, నాగేష్, గోపాలరావు, ప్రసాద్, గణేష్ టీడీపీ కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు ఆశ్రమ పాఠశాలలో డిడి కొండలరావు ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాలు పరిశీలించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే మెనూ కచ్చితంగా అమలు చేయాలని, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని డిడి కొండలరావు ఆశ్రమ పాఠశాల వార్డెన్ లను హెచ్చరించారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్ర పాలన

### అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయపుటల్లో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో పరుగు లెట్టిస్తూ, అశేష ప్రజా ఆదరాభిమానాలను స్వంతం చేసుకుంటున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఓవైపు సంక్షేమం, మరోవైపు గ్రామ అభివృద్ధి పనులను రెండు కళ్ళుగా పాలనను కొనసాగిస్తూ అన్ని సామాజిక సామాజిక వర్గాలకు సమన్యాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ సచివాలయం పరిధిలో మంగళవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సజావుగా సాగింది. ఈకార్యక్రమంలో భాగంగా భీమునివలస, సిరాల మామిడివలస, రణజిల్లేడ గ్రామాలకు చెందిన 227 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు విన్నవించిన గ్రామ సమస్యలను స్వీకరించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గిరిజనులు కోరిన విధంగానే ప్రభుత్వ నిధుల నుండి సిసి రోడ్ల నిర్మాణం, త్రాగునీరు సమస్యలను తీరుస్తామని సంపూర్ణ హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ వెంట ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పాడి రమేష్, స్థానిక సర్పంచ్ పెట్టేలి సుష్మిత, పీఏసీస్ చైర్మన్ బూర్జ హస్తిన కుమార్, పీఏసీస్ డైరెక్టర్ మాదల పుష్ప, కొత్త భల్లు గుడా సర్పంచ్ కొర్రా రాధిక, మండల మహిళా అధ్యక్షురాలు పాంగి సుమిత్ర, స్థానిక ఎంపీటీసీ కిల్లో కుమారి, మార్కెట్ యార్డు చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు మజ్జి గురు, కొర్రా సూర్య నారాయణ, మాజీ ఎంపీపీ కార్తికో అరుణకుమారి, వార్డు సభ్యులు ఎల్బీ కిరణ్ కుమార్, షేక్ యాసిన్, యువజన విభాగ నాయకులు, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ మొస్య రంజిత్ కుమార్, సర్పంచ్ సారా సీతయ్య, సుంకరమెట్ట వైస్ సర్పంచ్ ఆశాలత, మాజీ సర్పంచ్ కిల్లో దొన్ను, ఎంపీడీఓ సీ.హెచ్. వెంకటేష్, హౌసింగ్ ఏ.ఈ కృష్ణారావు, ఏవో రాంబాబు, ఎమ్మార్వో వేణుగోపాల్, ఎం.ఈ.ఓ భారతి, ఏటీడబ్ల్యూ మల్లికార్జున రావు, ఏపీఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి రాంబాబు, స్థానిక మహిళా నాయకులు సుమోని, రుక్మణి, వైసీపీ సీనియర్ సీనియర్ నాయకులు సమర్థి రఘునాథ్, శెట్టి అప్పాలు, సాంబా, పంచాడి తిరుపతి, పెట్టేలి సుక్ర, నోబో, పాట్నాల రాంబాబు, జన్ని సన్యాసి, కొర్రా జగత్ రామ్, జి.అప్పన్న, జె రఘునాథ్, జె.చిన్నయ్య, పాడి రామారావు, బి.సుబ్బారావు, పి.రాము, ఎం. బికారి, కె.సన్యాసిరావు, పి.దాశరథ్, మండ్యకేడ్డి బాలరాజు, గొల్లోరి గోపాల్, నర్సింగ్, జన్ని అర్జున్, మల్లేశ్ నాయక్, సుందర్ రావు, మోహన్, అర్జున్, చందు, గణేష్, రాధ, అనంతగిరి మండల వైసిపి సీనియర్ నాయకులు రేగబోయిన స్వామీ, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మోదమ్మను దర్శించుకున్న బూడి

**మాడుగుల అక్టోబర్ 18 ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం ఉదయం మాడుగుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎం.గదబూరు గ్రామంలో నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మర్యాదలతో మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ఆలయ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, డి సూర్యారావు, పుప్పాల రమేష్ తదితరులు మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి రామధర్మజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి : మండల ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి

**మాడుగుల అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అలసత్వము ఫలించినచో ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం వ్యవసాయ సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి 19 మంది వ్యవసాయ సహాయకులు హాజరు కావాల్సి ఉండగా 9 మంది మాత్రమే హాజరుగా ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న 24 మండలాలలో కే కోటపాడు మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయకులు పనితీరు సక్రమంగా లేదని జిల్లా కలెక్టర్ తమ దృష్టికి తీసుకొచ్చారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇటీవలే మండలంలో పర్యటిం చిన పిదప వ్యవసాయ సహాయకుల పనితీరు సక్రమంగా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వము అందజేస్తున్న వివిధ పథకాలు వ్యవసాయ సూచనలు సలహాలు ఇవ్వవలసిన వ్యవసాయ సహాయకులు అలసత్వం పట్ల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె శశిదేవి వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**యలమంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండలంలో పులపర్తి గ్రామంలో వరుసగా రెండో రోజు ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తనకు తెలియజేయాలన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు బ్యాగ్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబి చైర్మన్ యూ.సుకుమార్ వర్మ, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ప్రసాద్ రావు, ఎంపిపి బోదెపు గోవింద్, గ్రామ సర్పంచ్ కొండబాబు, యలమంచిలి వైసిపి పట్టణ, రూరల్ అధ్యక్షులు బి.ఎర్రయ దొర, కె. త్రినాథ్, సీనియర్ వైసీపీ నాయకులు సేనాపతి రాము, సచివాలయ ఉద్యోగులు వైసీపీ పార్టీ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జైలు

**యలమంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 8 మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని సోమవారం వారినీ కోర్టులో హాజరుపరచగా వారిలో 8 మందికి జైలు శిక్ష విధించడం అయినదని, ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్ రోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘ యువజన అధ్యక్షుడుగా రాజా

**యలమంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పరవాడలో జరిగిన సమావేశంలో యలమంచిలి నియోజక వర్గ యువజన విభాగ అధ్యక్షుడుగా పెదపాటి రాజా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గములో గల బిసిల సంక్షేమానికి తన తోడ్పాటును అందిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు లీలా కృష్ణ యాదవు, పలువురు ఆయనను అభినందించారు.

## విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ

### పోషకాహారంతోనే ఆరోగ్యం: సీడ్స్ కో ఫౌండర్ గుప్తా

**ఆనందపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా చెగ్, సీడ్స్ (సస్టైనబుల్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ఎకోలాజికల్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురం మండలం బోయపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీడ్స్ కో ఫౌండర్ మను గుప్తా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలకు సూపర్‌ఫుడ్‌లను అందించడం వల్ల వారి రోగనిరోధక శక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని 66 పాఠశాలల నుంచి విద్యార్థులను ఎంపిక చేశారు. వీరందరికి కిట్లు అందజేశారు. వాతావరణ మార్పు, కోవిడ్-19, ఆహార అభద్రత తదితర ప్రపంచ సంక్షోభాల ఫలితంగా సమాజంలోని అట్టడుగు వర్గాలు ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. ఢిల్లీ, విశాఖపట్నంలోని పాఠశాల విద్యార్థులకు 15,500 న్యూట్రిషన్ కిట్‌లను పంపిణీ చేశామన్నారు. సూపర్‌ఫుడ్‌లు వాటి అద్భుతమైన పోషక సాంద్రత ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందినందున, 90కి పైగా పాఠశాలలు ఎంపిక చేశామన్నారు. ఇందులో తక్కువ ఆదాయ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో 66 పాఠశాలలు, ఢిల్లీలో 28 పాఠశాలలను ఎంపిక చేశామని తెలిపారు. ఈ హెల్తీ ఫుడ్ కిట్‌లను అందించడంతో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పరిచయం చేశామన్నారు. ఈ సందర్భంగా చెగ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ టీఎస్ మాట్లాడుతూ చెగ్స్ గ్లోబల్ డే ఆఫ్ ఇంపాక్ట్ కోసం ఈ పిల్లలతో కలిసి పనిచేయడం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడానికి సీడ్స్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. చెగ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ టీఎస్ మాట్లాడుతూ చెగ్స్ గ్లోబల్ డే ఆఫ్ ఇంపాక్ట్ కోసం ఈ పిల్లలతో కలిసి పనిచేయడం మాకు చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడానికి సీడ్స్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. పౌష్టికాహారం పెరుగుతున్న పిల్లలకు వారి మానసిక, శారీరక శ్రేయస్సుకు అవసరమైన పోషకాలను అందజేస్తుందన్నారు. బలహీన వర్గాలకు మద్దతుగా సీడ్స్‌తో సుదీర్ఘ సహకారం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వానపల్లి లక్ష్మి ముత్యాల రావు, ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు, చెగ్ సీనియర్ మేనేజర్ మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన ఐఇసి జాయింట్ డైరెక్టర్

### ఫ్యామిలీ ఫిజిషియన్‌పై సూచనలు

**ఆనందపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని గంభీరం, కుసులవాడబోని హెల్త్ వెల్నెస్ కేంద్రాలను ఐఈసి జాయింట్ డైరెక్టర్, ఫ్యామిలీ ఫిజిషియన్ నోడల్ అధికారి డాక్టర్ సుశీల సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అన్ని రకాల పరీక్షలు మందులు విషయంపై సిబ్బందితో మాట్లాడారు. ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం గురించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి డాక్టర్ శైలజతో మాట్లాడారు. ఎవరెవరు ఏ ఏ పనులు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కోరాడ శైలజ, సూపర్వైజర్ ఐ గోవిందరావు, సిహెచ్ఓ సాయి గౌతమి, హెల్త్ అసిస్టెంట్ అప్పలరాజు ఏఎన్ఎం సత్యవతి సచివాలయ ఏఎన్ఎం గంగాదేవి పాల్గొన్నారు.

## టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ అనే కార్యక్రమం

**పద్మనాభం, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



పద్మనాభం మండలం జెడ్పీహెచ్ఎస్ రేవిడిలో మండలంలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రథం సంస్థ వారు రూపొందించిన టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ అనే కార్యక్రమం పైన 2 స్పెల్స్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహిం చాలని మార్గదర్శకాలు విడుదల చేయ టం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి స్పెల్ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం నేటి నుంచి 20 అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి భీమిలి డైట్ లెక్చరర్ ఎస్.త్రినాథరావు పరిశీలకులుగా వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి శిక్షణ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించడం జరిగింది. డైట్ నుంచి వచ్చిన పరిశీలకులు మాట్లాడుతూ మండలంలో ట్రైనింగ్ కార్యక్రమం టైమ్ టేబుల్ వారీగా చక్కగా జరుగుతుంది. అలాగే ఉపాధ్యాయులందరూ చక్కగా ట్రైనింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థుల్లో కనీస అభ్యసన స్థాయిలను పెంపొందించి పిల్లలను చదవడం రాయడం లెక్కలు చేయడం వంటి అంశాలలో ముందుకు తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయవలసిందిగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పూర్తయిన తర్వాత ఉపాధ్యాయులు వారి యొక్క పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ఒక గంట మధ్యాహ్నం ఒక గంట తెలుగు, గణితంపైన పిల్లలకు ప్రత్యేకమైన బోధన చేయవలసి ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ కె.సన్యాసినాయుడు, మండల రిసోర్స్ పర్సన్లు కె. చిన్నారావు, పి.శ్రావణి, ఎం.ప్రశాంతి, సిఆర్పి కె.జట్లయ్య పాల్గొనడం జరిగింది.

## ఏనుగుల పాలెంలో ఆయుర్వేద శిబిరం

**పద్మనాభం అక్టోబర్ 18 ప్రభాతవార్త**



పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో ఉన్న ఏనుగుల పాలెం గ్రామంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఈ దినమున రేవిడి ఆయుర్వేద డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో సుమారు 150 మంది వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షలలో భాగంగా శిబిరానికి విచ్చేసిన వారికి ఆయుర్వేదం గురించి ఆయుర్వేద మందులు గురించి అనేక రకాల విషయాలను మందుల వినియోగం గురించి చెప్పుట జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కుటుంబాల నుంచి వైద్య పరీక్షల నిమిత్తము శిబిరానికి వచ్చి చికిత్సలు చేయించుకున్నారు. ఈ వారం రోజులపాటు మండలంలో ఉన్న అన్ని పంచాయతీలలో ఆయుర్వేద శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పారు. ఈ శిబిరంలో ఆయుర్వేద సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

